నేటి కందం- నేటికి అందం

అటు కేంద్రమ్మిటు రాష్ట్రము
గటియించుటకై"కుటుంబ కల్యాణమ్ము"న్
స్ఫుటమగు పథకముల నిడెను
పటుతరముగ "మన మహిళలు స్వాస్థ్యము" నొందన్ !!

కేంద్రం "స్వస్థ్ నారీ,సశక్త్ పరివార్" పేరుతో రాష్ట్రం "సంజీవని " పేరుతో మహిళల ఆరోగ్యం కోసం,కుటుంబ కల్యాణం కోసం క్రొత్త పథకాలు ప్రకటించడం జరిగింది



-రాధశ్రీ
సెల్:9494481210

# నేటి నిజం

తెలుగు దినపత్రిక

బందూకులకన్నా నేడు
భావాలే పరమ శక్తి
మంచో చెడో సమాజాన్ని
మార్చు వాటి ప్రయోక్తి.
శాస్త్రాలు మౌఢ్యాలు
సర్వం దాని కవలలు
ఎంపికలో పొరబడితే
ఎగిరిపోవు ప్రగతి కలలు



-వేల్పుల నారాయణ
9440433475

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 19-9-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-50 001. సంపుటి :32 సంచిక:35 పేజీలు:6 వెల: రూ.1/-


## ఉత్తరాఖండ్‌లో విరిగిపడిన కొండచరియలు..

### 20 మందికి గాయాలు, 14 మంది మిస్సింగ్



డెహ్రాడూన్, సెప్టెంబర్ 18: ప్రకృతి విలయంతో ఉత్తరాఖండ్ అల్లాడుతున్నది. చమోలి జిల్లాలో కొండ చరియలు విరిగిపడ్డాయి. దీంతో నాలుగు గ్రామాల్లో 30కు పైగా ఇళ్లు ధ్వంసమయ్యాయి. 20 మంది గాయపడగా 14 మంది గల్లంతయ్యారు. శిథిలాల కింద వారు చిక్కుకుని ఉంటారని అనుమానిస్తున్నారు. గురువారం భారీ వర్షం కారణంగా వరదలు సంభవించాయి. దీంతో చమోలి జిల్లాలోని నాలుగు గ్రామాల్లో కొండచరియలు విరిగిపడ్డాయి. 30కుపైగా ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఈ నేపథ్యంలో సుమారు 20 మంది గాయపడ్డారు. 14 మంది జాడ కనిపించడం లేదు. దీంతో అదృశ్యమైన వ్యక్తులు శిథిలాల కింద చిక్కుకున్నట్లు అనుమానిస్తున్నారు.కాగా, జాతీయ, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళాలు ప్రభావిత ప్రాంతాలకు చేరుకున్నాయని ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి తెలిపారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. తలకు గాయమైన చిన్నారితో సహా తీవ్రంగా గాయపడిన వారిని హెలికాప్టర్ ద్వారా రిషికేశ్‌లోని ఎయిమ్స్‌కు తరలించినట్లు వివరించారు. ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు వెల్లడించారు.

## కొండచరియలు.. తృటిలో తప్పించుకున్న బీజేపీ ఎంపీ

డెహ్రాడూన్: కొండచరియలు విరిగిపడ్డాయి. అయితే ఆ రహదారిపై కాన్వాయ్‌లో వెళ్తున్న బీజేపీ ఎంపీ తృటిలో తప్పించుకున్నారు. ఆ రోడ్డుపై కొండచరియలు విరిగిపడిన వీడియో క్లిప్‌ను ఆయన షేర్ చేశారు. ఉత్తరాఖండ్‌లో ఈ సంఘటన జరిగింది. గర్వాల్ బీజేపీ ఎంపీ అనిల్ బలూనీ బుధవారం చమోలి, రుద్రప్రయాగ్‌లోని వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు. ఆ తర్వాత రిషికేశ్‌కు వెళ్లిన ఆయన తన కాన్వాయ్‌లో తిరుగు ప్రయాణమయ్యారు.

కాగా, దేవ్‌ప్రయాగ్ సమీపంలోని బద్రీనాథ్ జాతీయ రహదారిపై కొండచరియలు విరిగిపడటాన్ని బీజేపీ ఎంపీ అనిల్ గమనించారు. వెంటనే తన కాన్వాయ్‌ను నిలిపివేశారు. వాహనం నుంచి దిగిన ఆయన మిగతా వాహనదారులను అప్రమత్తం చేశారు. ఇంతలో భారీగా కొండచరియలు ఆ రహదారిపై విరిగిపడ్డాయి. ఇది చూసి బీజేపీ ఎంపీ అనిల్ కూడా భయాందోళన చెందారు. అక్కడి నుంచి దూరంగా వెళ్లారు. తన వాహనాలను వెనక్కి మళ్లించారు.

మరోవైపు బీజేపీ ఎంపీ అనిల్ బలూనీ ఈ భయానక అనుభవాన్ని సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఈ వీడియో క్లిప్‌ను ఎక్స్‌లో షేర్ చేశారు. 'ఈ సంవత్సరం ఉత్తరాఖండ్‌లో సంభవించిన తీవ్రమైన వర్షాలు, కొండచరియలు విరిగిపడటం చాలా మందికి లోతైన గాయాలను మిగిల్చాయి. వాటిని నయం చేయడానికి చాలా సమయం పడుతుంది. నిన్న సాయంత్రం, విపత్తు ప్రభావిత ప్రాంతంలో కొండచరియలు విరిగిపడిన భయానక దృశ్యాన్ని మీ అందరితో పంచుకుంటున్నా' అని పేర్కొన్నారు.కాగా, ఉత్తరాఖండ్ ఎదుర్కొంటున్న తీవ్రమైన ప్రకృతి వైపరీత్యం గురించి ఇది చాలా చెబుతుందని అనిల్ బలూనీ తెలిపారు. సవాల్‌తో కూడిన పరిస్థితుల్లో రోడ్లపై పేరుకు పోయిన కొండచరియల శిథిలాలు తొలగిస్తున్న కార్మికుల అంకితభావంతో పాటు అధికారులందరినీ అభినందిస్తున్నట్లు వెల్లడించారు.

## హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం..



హైదరాబాద్, సెప్టెంబర్ 18: రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఓ గంట పాటు కుండపోత వర్షం కురిసింది. దీంతో భాగ్యనగరం తడిసి ముద్దైంది. భారీ వర్షానికి నగరంలోని రోడ్లు, లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. చాలా ప్రాంతాల్లో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పలు ప్రాంతాల్లో వాహనాలు నీట మునిగాయి. సోమాజిగూడలో మోకాళ్ల లోతు నీరు రోడ్డుపై చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ముషీరాబాద్, చిక్కడపల్లి, రాంనగర్, ఓయూ, తార్నాక, దోమలగూడ, విద్యానగర్, బాగ్‌లింగంపల్లి, అంబర్‌పేట, కాచిగూడ, బర్కత్‌పురా, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, మణికొండ, ఫిల్మ్‌నగర్, ఎర్రగడ్డ, శ్రీనగర్ కాలనీ, కృష్ణానగర్, యూసుఫ్‌గూడ, ఎస్సార్ నగర్, అమీర్‌పేట్, బోరబండ, అల్లాపూర్, చార్మినార్, బహదూర్‌పురా, చాంద్రాయణగుట్ట, యాకుత్‌పురా, ఫలక్‌నూమా, బార్కస్, లంగర్‌హౌస్, కార్వాన్, మల్కాపూర్, ఆసిఫ్‌నగర్‌తో పాటు పలు ప్రాంతాల్లో వాన దంచికొట్టింది.

## కలెక్టర్‌పై ప్రభుత్వం సీరియస్..

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 18:(నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పై తెలంగాణ ప్రభుత్వం సీరియస్ అయింది. నిన్న(బుధవారం) ప్రజా పరిపాలన దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ప్రోటోకాల్ పాటించకపోవడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. జెండా ఆవిష్కరణ సమయానికి హాజరు కాకపోవడంతో పాటు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు స్వాగతం పలకడంలో కలెక్టర్ నిర్లక్ష్యం వహించారు.

ఈ విషయంపై నిన్న (బుధవారం), సీఎస్‌కు , సీఎంఓకు ఫిర్యాదు చేశారు ఆది శ్రీనివాస్ ఈ సంఘటనకు సంబంధించి రాతపూర్వకంగా వివరణ ఇవ్వాలని నోటీసులు జారీ చేసింది ప్రభుత్వం. అధికారికంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిబంధనలు పాటించకుండా వ్యవహరించిన తీరును సర్కార్ తప్పుబట్టింది.

రోజురోజుకూ వివాదాస్పదంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మారుతున్నాడని సర్కార్ సీరియస్ అయింది.

ఓ భూ నిర్వాసితుడి విషయంలో నిన్న(బుధవారం) కోర్టు వారెంట్ జారీ చేసింది. ఈ క్రమంలో ఈరోజు(గురువారం) జిల్లా వ్యాప్తంగా ఆది శ్రీనివాస్‌కు మద్దతుగా నిరసన తెలిపారు బీసీ సంఘాల నేతలు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జిల్లా కలెక్టర్ సంజయ్ ఝాకు నోటీసులు జారీ చేశారు సీఎస్. సోమవారం మధ్యాహ్నం 3 గంటల్లోపు తన సంజాయిషీ ఇవ్వాలని కలెక్టర్‌ను సీఎస్ ఆదేశించారు. కలెక్టర్ ఇచ్చే వివరణను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## బ్రిటిష్ హైకమిషనర్‌తో సీఎం రేవంత్ భేటీ...



హైదరాబాద్, సెప్టెంబర్ 18:భారత బ్రిటిష్ హైకమిషనర్ లిండీ కామెరాన్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు (గురువారం) జూబ్లీహిల్స్ నివాసంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా యూకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే చెవెనింగ్ స్కాలర్ షిప్ కో-ఫండింగ్ ప్రాతిపదికన తెలంగాణ మెరిట్ విద్యార్థులకు ఇచ్చేందుకు లిండీ కామెరాన్ అంగీకరించారు. ఎడ్యుకేషన్, టెక్నాలజీ సంబంధిత రంగాల్లో సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ముఖ్యమంత్రికి బ్రిటిష్ హైకమిషనర్ వివరించారు.

యూకే యూనివర్సిటీలలో చదువుకునే తెలంగాణ విద్యార్థుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి అక్కడి యూనివర్సిటీలు ఆపరేట్ చేసేలా చూడాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ సందర్భంగా తెలంగాణలో తీసుకురాబోతున్న కొత్త ఎడ్యుకేషన్ పాలసీ డ్రాఫ్ట్‌ను కూడా బ్రిటీష్ హైకమిషనర్‌కు సీఎం రేవంత్ వివరించారు.

రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లకు ట్రైనింగ్ అందించేందుకు బ్రిటీష్ హైకమిషనర్ సుముఖత వ్యక్తం చేశారు. మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో బ్రిటీష్ కంపెనీలు భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి కోరారు. జీసీసీ, ఫార్మా, నాలెడ్జ్, అకాడమిా విభాగాల్లో పెట్టుబడులకు ముందుకు రావాలని సీఎం కోరగా.. అందుకు బ్రిటీష్ హైకమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశానికి డిప్యూటీ హైకమిషనర్ హైదరాబాద్ గారెత్ విన్ ఓవెన్ పొలిటికల్ ఎకానమి అడ్వైజర్ నళిని రఘురామన్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి హాజరయ్యారు.

## బతుకమ్మ, దసరాకు టీజీఎస్‌ఆర్టీసీ 7754 ప్రత్యేక బస్సులు

హైదరాబాద్, సెప్టెంబర్ 18:బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో ప్రజలకు రవాణాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఈ పండుగలకు రాష్ట్రవ్యాప్తంగా 7754 స్పెషల్ బస్సులను బస్సులను నడపడానికి ప్రణాళిక సిద్ధం చేసింది. అందులో 377 స్పెషల్ సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పించింది. ఈ నెల 20 నుంచి అక్టోబర్ 2 వరకు ప్రత్యేక బస్సులను నడపనుంది. సద్దుల బతుకమ్మ ఈ నెల 30న, దసరా అక్టోబర్ 2న ఉన్నందున.. ఈ నెల 27 నుంచే సొంతూళ్లకు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశముండటంతో ఆ మేరకు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచనుంది. అలాగే, తిరుగు ప్రయాణానికి సంబంధించి అక్టోబర్ 5, 6వ తేదిల్లోనూ రద్దీకి అనుగుణంగా బస్సులను సంస్థ ఏర్పాటు చేయనుంది.

హైదరాబాద్‌లో ప్రధాన బస్టాండ్‌లైన ఎంజీబీఎస్, జేబీఎస్, సీబీఎస్‌తో పాటు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే కేపీహెచ్‌బీ కాలనీ, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఉప్పల్ బస్టాండ్, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, ఆరాంఘర్, తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను సంస్థ నడిపించనుంది. హైదరాబాద్, సికింద్రాబాద్ నుంచి రాష్ట్రం నలుమూలలతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలకు ఈ ప్రత్యేక బస్సులు నడుపుతోంది.

దసరా స్పెషల్ బస్సుల్లో మాత్రమే రాష్ట ప్రభుత్వం జీవో నంబర్ 16 ప్రకారం తిరుగు ప్రయాణంలో ఖాళీగా వచ్చే బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చుల మేరకు టికెట్ ధరలను సంస్థ సవరించనుంది. ఈ నెల 20తో పాటు 27 నుంచి 30 తేదివరకు వరకు, అలాగే అక్టోబర్ 1, 5, 6వ తేదిల్లో నడిచే స్పెషల్ బస్సుల్లోనే సవరణ ఛార్జీలు అమల్లో ఉంటాయి. ఆయా రోజుల్లో తిరిగే రెగ్యూలర్ సర్వీసుల చార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదు. అవి యధావిధిగా ఉంటాయి.

"బతుకమ్మ, దసరా పండుగల దృష్ట్యా ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడానికి సంస్థ సంసిద్ధంగా ఉంది. గత దసరా కంటే ఈ సారి అదనంగా 617 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశాం. రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక క్యాంప్ లను ఏర్పాటు చేసి ప్రయాణికులకు అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నాం. ముఖ్యంగా ఎల్బీనగర్, ఉప్పల్, ఆరాంఘర్, కేపీహెచ్‌బీ, సంతోష్ నగర్, తదితర ప్రాంతాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం షామియానాలు, కుర్చీలు, తాగునీరు, తదితర మౌలిక సదుపాయాలతో పాటు పబ్లిక్ అడ్రస్ సిస్టంను ఏర్పాటు చేయాలని క్షేత్రస్థాయి అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశాం. ప్రతి రద్దీ ప్రాంతం వద్ద పర్యవేక్షణ అధికారులను నియమిస్తున్నాం. ప్రయాణికుల రద్దీని బట్టి వారు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంచుతారు. పోలీస్, రవాణా, మున్సిపల్ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ.. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడమే లక్ష్యంగా సంస్థ అన్ని చర్యలు తీసుకుంటోంది." అని టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు.

పండుగలకు రద్దీ ఎక్కువగా ఉందని వైట్ నంబర్ ప్లేట్ గల ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించి.. ఇబ్బందులు పడొద్దని ఆయన సూచించారు. టీజీఎస్‌ఆర్టీసీలో ఎంతో అనుభవం గల డ్రైవర్లు ఉన్నారని, వారు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేస్తారని చెప్పారు.

బతుకమ్మ, దసరా ప్రత్యేక సర్వీసుల్లో ముందస్తు రిజర్వేషన్ ను సంస్థ అధికారిక వెబ్ సైట్ బిణబతీబిఞ.ఏబీబ.తిని లో చేసుకోవాలని కోరారు. దసరా స్పెషల్ సర్వీసులకు సంబంధించి పూర్తి సమాచారం కోసం టీఎస్‌ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040- 69440000, 040-23450033ను సంప్రదించాలని సూచించారు.

## సింగరేణి భూగర్భ గనిలో ప్రమాదం



జయశంకర్ భూపాలపల్లి, సెప్టెంబర్ 18: సింగరేణి భూగర్భ గనిలో ప్రమాదం చోటుచేసుకుంది. కేటీకే 5 ఇంక్లైన్ రెండవ లెవెల్ వద్ద వెల్డింగ్ చేస్తున్న క్రమంలో నిప్పు అంటుకుని విషవాయువులు వెలువడ్డాయి.మొదటి షిఫ్ట్ ముగిసే సమయానికి ఈ దుర్ఘటన జరిగినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న రెస్క్యూ, ఫైర్, సేఫ్టీ అధికారులు ముమ్మర సహాయక చర్యలు చేపట్టారు. గని లోపల పంప్ ఆపరేటర్ చిక్కుకున్నట్లు అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## గిన్నిస్ బుక్ రికార్డులో చేరేలా బతుకమ్మ సంబరాలు: మంత్రి జూపల్లి

హైదరాబాద్, సెప్టెంబర్ 18: బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి అని, ప్రకృతిని గౌరవించడం, ప్రకృతిని కాపాడటం మనందరి బాధ్యత అని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. బతుకమ్మ పండుగలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పాల్గొని ప్రపంచానికి చాటి చెప్పాలని తెలిపారు. ఈ నెల 21వ తేదీ నుంచి 31వ తేదీ వరకు బతుకమ్మ పండుగ జరుగుతుందని వెల్లడించారు.

21వ తేదీన వెయ్యి స్తంభాల ఆలయం వద్ద ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. గిన్నిస్ బుక్ రికార్డులో చేరే విధంగా సంబరాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇవాళ (గురువారం) గాంధీభవన్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడారు. బతుకమ్మ బాధల నుంచి పుట్టిందని చరిత్రలో ఉందని వివరించారు. కొత్తగా కవులను రచయితలను పిలిచి వారితో చర్చించి బతుకమ్మ పాటలు పాడేలా ప్లాన్ చేస్తామని పేర్కొన్నారు. బతుకమ్మ జరిగే ప్రాంతంలో ఘనంగా ఏర్పాట్లు చేస్తామని వెల్లడించారు.

విమానాశ్రయంలో కూడా మన సంస్కృతి తెలిసేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. బతుకమ్మ పండుగలో ప్రజలు అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. బతుకమ్మ పండుగ చేసుకున్న తర్వాత చెరువులో వదలాలని...అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. బతుకమ్మ పండుగపై అవగాహన కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. బతుకమ్మ పండుగ ముఖ్య ఉద్దేశం అందరూ కలిసి ఆత్మీయంగా చేసుకోవాలని. ఇది వ్యక్తుల కార్యక్రమం కాదు అందరి పండుగ అని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.

బతుకమ్మ పండుగను రాజకీయం చేశారు: మహేష్ కుమార్ గౌడ్

కొందరు బతుకమ్మ పండుగను రాజకీయం చేశారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. వివిధ రకాల పాటలతో బతుకమ్మను రాజకీయం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. తెలంగాణ సంప్రదాయం బతుకమ్మ పండుగ అని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ శ్రేణులు ఎంగిలి పువ్వు నుంచి సద్దుల బతుకమ్మ వరకు ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. బతుకమ్మ పండుగపై కొన్ని అపోహలు ఉన్నాయని అన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ పండుగ.. తెలంగాణ సంప్రదాయమని చెప్పుకొచ్చారు. బతుకమ్మ పండుగలో ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లో బతుకమ్మ కుంట బతుకమ్మ కోసం మళ్లీ వచ్చిందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఇబ్బంది పడుతున్న ప్రజలు : ఎమ్మెల్యే తలసాని



హైదరాబాద్, సెప్టెంబర్ 18:అధికారుల నిర్లక్ష్యం, ప్రభుత్వ పర్యవేక్షణ లోపం వల్లనే ప్రజలకు అవస్థలు పడుతున్నారని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.

మినిష్టర్ రోడ్‌లోని కాచిబౌలి, నల్లగుట్ట ప్రాంతాల్లో ముంపుకు గురైన ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇండ్లలోకి నీరు చేరి రాత్రంతా జాగారం చేసిన బస్తీల ప్రజలు అండగా ఉంటామన్నారు. అధైర్యపడొద్దని బాధితులకు ధైర్యం చెప్పారు.

భారీ వర్షాల నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ, హైడ్రా అధికారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకోలేదన్నారు.

కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్న నాలాల్లో ఎక్కడి చెత్త అక్కడే ఉంది. ముఖ్యమంత్రి వద్దే మున్సిపల్ శాఖ ఉన్నప్పటికి ప్రయోజనం లేదన్నారు.

నాలాల్లో పూడిక తొలగింపు విషయంలో సమీక్ష జరపాలని డిమాండ్ చేశారు.

## వీఓఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి : శరత్ కుమార్



ఖమ్మం, సెప్టెంబర్ 18:తెలంగాణ వ్యాప్తంగా ఏండ్ల తరబడి పనిచేస్తున్న వీఓఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వీఓఏల సంఘం రాష్ట్ర జేఏసీ కార్యదర్శి శరత్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ పవన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఖమ్మం రూరల్ మండల పరిధిలోని వంశీకృష్ణ పంక్షన్‌హాల్‌లో జరిగిన ఖమ్మం జిల్లా వీఓఏల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనేక సంవత్సరాల నుండి చాలీచాలని డబ్బులతో వెట్టి చాకిరి చేస్తున్నా ప్రభుత్వాలు తమ సమస్యలను పట్టించుకోవట్లేదన్నారు.

ప్రభుత్వానికి ప్రజలకు వారధిలా ఉన్న వీఓఏలను నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు.

అనంతరం ఉమ్మడి ఖమ్మం జిల్లా వీఓఏల జేఏసీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా జంపాల రమేశ్, అధ్యక్షుడిగా కాటురి మణి, ప్రధాన కార్యదర్శిగా వేల్పుల సుశీల, కోశాధికారిగా విజయకుమారి, జాయింట్ సెక్రటరీగా పసుపులేటి శ్రీలక్ష్మి, సెక్రటరీగా భక్తు రాంబాబు, వైస్ ప్రెసిడెంట్‌గా ముత్తమాల రాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా జ్యోతిరెడ్డి, పద్మావతి, సలహాదారుడిగా బానోతు భాస్కర్, సభ్యులుగా అరుణ, ప్రసన్నను ఎన్నుకున్నారు.

## వెంగళ్‌రావు నగర్‌లో మాగంటి సునీత పర్యటన

హైదరాబాద్, సెప్టెంబర్ 18:జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళ్‌రావు నగర్ డివిజన్‌లో ఈరోజు ఉదయం జూబ్లీహిల్స్ శాసనసభ్యులు, హైదరాబాద్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, స్వర్గీయ మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత పర్యటించారు.

ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ, స్వర్గీయ గోపన్న హయాంలో డివిజన్‌లో జరిగినటువంటి పెండింగ్ పనులపై ఆరా తీశారు. అలాగే పరిశుభ్రత కార్మికులు చేస్తున్న కృషిని గుర్తించి వారిని శాలువాలతో సత్కరించారు. అనంతరం స్థానిక హోటల్‌ను సందర్శించి స్వయంగా దోసెలు వేసి కార్యకర్తలతో కలిసి టిఫిన్ చేశారు. అదే విధంగా స్థానిక దేవాలయాలను కూడా దర్శించారు.

ఈ కార్యక్రమంలో వెంగళ్‌రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ దేదిప్యా రావు, మాజీ కార్పొరేటర్ శ్యాం ముదిరాజ్, నాయకులు విజయ్ ముదిరాజ్, వేణు, ఆంజనేయులు యాదవ్, పూజారి బాలరాజ్, బంటి యాదవ్, పవన్ ముదిరాజ్, గజ్జల బాలకృష్ణ, అజ్జు బాయ్, అంబటి రామకృష్ణ విజయ గౌడ్, కట్ట లక్ష్మి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# దేశ ఆర్థిక ప్రగతి రథ ఇంధనాలు వృత్తి కార్మికులు

## (19 సెప్టెంబర్ "జాతీయ వృత్తి-ఆధార శ్రామికుల దినం" సందర్భంగా)

ప్రపంచ మానవాళి జీవిత పయనాలు సరళంగా, సజావుగా నడవడానికి మనతో నిరంతరం నిలుస్తున్న వృత్తిపరమైన శ్రామికులు లేదా ట్రేడ్స్‌మెన్ దోహదపడుతున్నారు. మన ఇంట్లో, వ్యాపారాల్లో, పని ప్రదేశాల్లో, విద్యాలయాల్లో సకల సౌకర్యాల కల్పనలో తమ జీవితాలను అంకితభావంతో త్యాగం చేసిన కష్ట జీవులు, నైపుణ్య రాసులు ఎందరో మన వెనుక ఉన్నారు. గృహ నిర్మాణాలు, రోడ్డు నిర్మాణాలు, మురికి కాలువల కట్టడాలు, ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, మేసన్స్, మెకానిక్స్, పేయింటర్స్, బాత్‌రూం క్లీనర్స్, ఉపకరణాల ఆపరేటర్స్, కార్పెంటర్స్, సేల్స్‌మెన్, వ్యవసాయ శ్రామికులు, లైన్‌మెన్, వెల్డర్స్, టెక్నీషియన్స్, స్టైలిస్టులు, డ్రైవర్స్, ఫారెస్టర్స్, ఫిషర్‌మెన్ లాంటి ఎందరో తమ తమ రంగాల్లో నైపుణ్యాలు కలిగిన శ్రమజీవుల ప్రమేయం లేకుండా మన జీవితాలు దుర్భరంగా ఉంటాయని మనకు తెలుసు. అలాంటి అమూల్య సేవలు అందిస్తున్న వృత్తి కార్మికుల కఠోర శ్రమను గుర్తించడం, వారికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలపడం, మనసారా వారి కుటుంబాల శ్రేయస్సు కోరడం లాంటి సత్కార్యాలకు వేదికగా ప్రతి ఏట సెప్టెంబర్ మూడవ శుక్రవారం రోజున "జాతీయ వృత్తి కార్మికం లేదా ట్రేడ్స్‌మెన్ దినం" జరుపుకోవడం 2011 నుంచి ఆనవాయితీగా మారింది.

### దేశాభివృద్ధిలో వృత్తి-ఆధార శ్రామికులు :

వృత్తి కార్మికులు మన గృహాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతారు. మనం నడిచే రోడ్లను అద్దాల వలె తయారు చేస్తారు. కార్యాలయాలు, వ్యాపార, విద్యా సముదాయాలను నిర్మిస్తారు. అధిక జనులు వారిని చాలా చులకనగా చూస్తూ, మర్యాదను ఇవ్వడం కూడా మరిచి పోతారు. అలాంటి శ్రమ జీవులు తమ నైపుణ్యాలను తరువాత తరానికి సునాయాసంగా అందజేస్తారు. దేశాభివృద్ధిలో ఈ వృత్తిపరమైన శ్రమ జీవుల పాత్ర అనన్య సామాన్యం. నేడు ఇలాంటి ట్రేడ్స్‌మెన్ రంగం దినదినాభివృద్ధి చెందుతూ అతి పెద్ద ఉపాధి రంగంగా అవతరిస్తున్నది. పౌర సమాజ శ్రేయస్సు, శాంతియుత జీవనాలకు వీరి చెమట దోహదపడుతున్నది. తగిన వేతనాలకు ట్రేడ్స్‌మెన్ చేతులు, పని ముట్లు, నైపుణ్యాలు, శిక్షణలతో సమాజ శ్రేయస్సుకు తమ వంతు కృషిని చేస్తున్నారు. ట్రేడ్స్‌మెన్ నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు ఆ రంగంలో పని చేయడం, చూసి చేసి పని నేర్చుకోవడం, శిక్షణ పొందడం, సర్టిఫికెట్ కోర్సులు చేయడం ద్వారా నేర్చుకుంటారు.

### దేశ ఆర్థిక ప్రగతి యంత్రాలుగా ట్రేడ్స్‌మెన్ :

దేశాభివృద్ధిలో తమ వంతు బాధ్యతలను నిర్వహిస్తున్న ట్రేడ్‌మెన్ వర్గం ఆయా దేశాలకు వెన్నెముక వలె పని చేస్తున్నారు. పౌర సమాజం సజావుగా ప్రగతి పరుగులు పెట్టడానికి ట్రేడ్‌మెన్ తెర వెనుక పాత్ర ఎంతగానో ఉన్నది. మన శ్రేయస్సుకు తమ వంతు కృషిని చేస్తున్న ట్రేడ్‌మెన్ వర్గాలకు కృతజ్ఞతలను తెలియజేద్దాం. తీపి రుచి చూపుదాం. మీ వెంట మేమున్నామన్న ధీమాను కల్పిద్దాం. టైరు సక్రమంగా తిరగడానికి అందులో దాగిన గాలి ఎంత ముఖ్యమో, అదే విధంగా తెర వెనుక అతి ముఖ్యమైన పాత్రను నిర్వహిస్తున్న ట్రేడ్‌మెన్‌ల అద్వితీయ సేవలు కూడా అంతే ముఖ్యం. మన ప్రగతి రథానికి కందెనలుగా ఈ శ్రమ జీవుల చెమట పని చేస్తున్నది. నైపుణ్యాలు కలిగిన ట్రేడ్‌మెన్‌ల డిమాండ్ అధికంగా ఉన్నది. ఈ రంగంలో నైపుణ్య యువతకు అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.

నేటి ట్రేడ్స్‌మెన్ దేశ ఆర్థికాభివృద్ధి యంత్రానికి ఇంధనంగా తమ శ్రమ స్వేదాన్ని స్వచ్ఛందంగా అందిస్తున్నారు. ఈ వర్గాలను హృదయపూర్వకంగా ఆదుకునేందుకు, అభినందించడానికి ఎన్నటికీ వెనుకాడరాదు.

-డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# కోల్ ఇండియా ఉద్యోగులకు కొత్త యూనిఫాం, కార్పొరేట్ వేతన ప్యాకేజీ, మెరుగైన పరిహారం

## -ప్రకటించిన కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18:కోల్ ఇండియా ఉద్యోగులకు ఇకపై కొత్త యూనిఫాం, కార్పొరేట్ వేతన ప్యాకేజీ, మెరుగైన పరిహారం లభించనుంది. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి ఈ రోజు వీటిని ప్రకటించారు. బొగ్గు గని కార్మికుల గౌరవం, భద్రత, సంక్షేమాన్ని మెరుగుపరచడంపై ప్రధానంగా దృష్టి సారించి.. మంత్రిత్వ శాఖ మార్గనిర్దేశంలో అత్యంత జాగ్రత్తతో ఈ కార్యక్రమాలను రూపొందించారు. ఉద్యోగుల అస్తిత్వాన్ని శక్తిమంతం చేసే, ఆర్థిక భద్రతను పెంపొందించే సమగ్ర విధానాన్ని అవి ప్రతిబింబిస్తున్నాయి. భూగర్భ, ఓపెన్ కాస్ట్ గనుల నుంచి పరిపాలన కార్యాలయాల వరకు.. అన్ని స్థాయుల్లో సామాజిక భద్రతను బలోపేతం చేస్తూ సమ్మిళిత వృద్ధి, కార్మికులే కేంద్రంగా విధానాల రూపకల్పన దిశగా కోల్ ఇండియా అంకితభావాన్ని చాటేలా ఈ కార్యక్రమాలున్నాయి.

దేశ అభివృద్ధిలో బొగ్గు గని కార్మికుల శ్రేయస్సు, భద్రత, గౌరవాన్ని కేంద్ర స్థానంలో నిలిపేలా చేపట్టిన ఈ చర్యలు... 'కార్మికులే ప్రథమం', 'కార్మికుల సంక్షేమం' అన్న అంశాలకు ప్రాధాన్యమివ్వాలన్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికతకు కట్టుబడి ఉన్నాయి. ఈ దృక్పథం ద్వారా.. దేశ ఇంధన భద్రతలో కార్మికుల సహకారానికి తగిన గౌరవం, రక్షణతోపాటు నిరంతర చేయూత లభిస్తుంది.

కోల్ ఇండియా తన 'వి కేర్' కార్యక్రమంలో భాగంగా.. దురదృష్టవశాత్తు గని ప్రమాదాల్లో మృతిచెందిన వారికి చెల్లించే పరిహారం మొత్తాన్ని రూ. 15 లక్షల నుంచి రూ. 25 లక్షలకు పెంచింది. ఈ మెరుగైన పరిహారం రెగ్యులర్ ఉద్యోగులకు, ఒప్పంద కార్మికులకు సమానంగా వర్తిస్తుంది. మృతుల కుటుంబాలకు నేరుగా పరిహారాన్ని చెల్లించడం ద్వారా.. సకాలంలో, పారదర్శకంగా వారికి అండగా నిలుస్తారు. 'ప్రమాద రాహిత్యం' లక్ష్యంగా ఉన్నప్పటికీ.. పరిహారంలో ఈ పెరుగుదల నష్ట సమయాల్లో క్రియాశీలంగా, కారుణ్యంతో వ్యవహరించడంలో కోల్ ఇండియా సంకల్పాన్ని ఇది ప్రతిబింబిస్తుంది.

'సురక్ష హర్ కర్మచారీ కి - అందరికీ భద్రత, భవిష్యత్తు సాధికారత' అనే ట్యాగ్‌లైన్‌తో కార్పొరేట్ వేతన ప్యాకేజీని ప్రారంభించారు. కోల్ ఇండియా ఉద్యోగులకు ఆర్థిక భద్రతలో గణనీయమైన పురోగతికి ఇది దోహదపడుతుంది. నిరంతర, సురక్షిత, ఆధునిక బ్యాంకింగ్ సౌకర్యాలతో ప్రతి కార్మికుడికి, వారి కుటుంబాలకు సాధికారత కల్పించడం లక్ష్యంగా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఆర్థిక కార్యక్రమమిది. రెగ్యులర్ ఉద్యోగులకు కోటి రూపాయల వ్యక్తిగత ప్రమాద బీమా కవరేజీని, ఒప్పంద కార్మికులకు రూ. 40 లక్షల కవరేజీని ఈ ప్యాకేజీ ద్వారా అందిస్తారు. 2.15 లక్షల రెగ్యులర్ ఉద్యోగులు, 44,000 మంది ఒప్పంద కార్మికులు ఇప్పటికే ఈ పథకం కింద నమోదు చేసుకున్నారు. కార్మికులకు విస్తృత ప్రయోజనాలు సమర్థంగా లభించేలా.. పది ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకులు, చత్తీస్‌గఢ్ రాష్ట్ర గ్రామీణ బ్యాంకుతో అవగాహన ఒప్పందం ద్వారా దీనిని అమలు చేశారు. ఉద్యోగులు ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. భాగస్వామ్య బ్యాంకుల ద్వారా నేరుగా ప్రయోజనాలను అందించే ఈ కార్యక్రమం.. సంక్షేమమే కేంద్రంగా రూపొందించినదని ఈ చర్యలతో స్పష్టమవుతోంది.

ఈ సంక్షేమ చర్యలతో పాటు.. కోల్ ఇండియా ఉద్యోగులకు ఉమ్మడి గుర్తింపు, వృత్తి నైపుణ్యం, భద్రతను పెంపొందించడానికి వీలుగా కొత్త యూనిఫాంను కూడా ప్రారంభించారు. భూగర్భ, ఓపెన్ కాస్ట్ గనుల నుంచి పరిపాలన కార్యాలయాలు, క్షేత్ర స్థాయి ప్రాజెక్టుల వరకు.. కోల్ ఇండియా కుటుంబ ఐక్యత, కీర్తి, గౌరవాన్ని ఈ యూనిఫాం ప్రతిబింబిస్తుంది. కార్మికుల్లో ఆత్మీయ భావనను, ఐక్యతను బలోపేతం చేస్తుంది.

కోల్ ఇండియా కార్మికుల సంక్షేమం, భద్రత, గౌరవాన్ని నిలబెట్టడంలో సంస్థ అంకితభావాన్ని ఈ కార్యక్రమాలు ప్రతిబింబిస్తున్నాయి. బలమైన సామాజిక రక్షణ, సమగ్ర ఆర్థిక భద్రత, సమ్మిళిత అస్తిత్వం ద్వారా.. ఉద్యోగుల సంక్షేమం, కార్మిక శక్తి నిర్వహణలో కోల్ ఇండియా కొత్త ప్రమాణాలను ఏర్పరుస్తోంది. దేశ ఇంధన రంగాన్ని సురక్షిత, స్ఫూర్తిదాయక, విలువైన శ్రామిక శక్తి ముందుకు నడిపిస్తోందని ఈ చర్యలు స్పష్టం చేస్తున్నాయి. భారతదేశ ఇంధన భద్రతకు బొగ్గు గని కార్మికులను వెన్నెముకగా గుర్తిస్తున్నాయి.

# 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా ప్రయాస్'పై వ్యాసం.. ప్రజలతో పంచుకున్న ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18:'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా ప్రయాస్'పై కేంద్ర మంత్రి శ్రీ మన్‌సుఖ్ మాండవీయ రాసిన ఒక వ్యాసాన్ని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రజలతో ఈ రోజు పంచుకున్నారు. 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా ప్రయాస్'... దైనందిన కార్యక్రమాల్లో కనిపిస్తోంది. విద్యుత్తు ఎంతమాత్రం విలాసవంతం కాదు. సంక్షేమ పథకాల ఫలితాలు నేరుగా ప్రజల చెంతకు చేరుతున్నాయి. డిజిటల్ సాంకేతిక నేపథ్యంలోనే మౌలిక సదుపాయాలు అందివస్తున్నాయి.

కేంద్ర మంత్రి శ్రీ మన్‌సుఖ్ మాండవీయ సామాజిక మాధ్యమం "ఎక్స్" లో నమోదు చేసిన సందేశానికి శ్రీ మోదీ ప్రతిస్పందించారు.

""సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా ప్రయాస్' ఫలితాలు దేశ ప్రజల కళ్లెదుట నిలిచాయని కేంద్ర మంత్రి శ్రీ మన్‌సుఖ్ మాండవీయ ఈ వ్యాసంలో వివరించారు. విద్యుత్తు ఇక విలాస వస్తువు ఎంత మాత్రం కాదనీ, సంక్షేమ పథకాలను నేరుగా ప్రజల చెంతకు చేరుస్తున్నారనీ, మౌలిక వసతుల కల్పనలో డిజిటల్ మాధ్యమ సమన్వయంతో వినియోగించుకుంటున్నారనీ ఆయన తెలిపారు.

ఈ భారతీయ నమూనాను ముందు ప్రయోగాత్మకంగా గుజరాత్‌లో అమలుచేసి ఆ తరువాత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జాతీయ స్థాయికి విస్తరించారు. పాలనను ఈ నమూనా చివరి అంచె వరకు తీసుకువెళ్లి, భారత్ లోని అధికార యంత్రాంగాన్ని వాగ్దానాలను చేసే స్థాయి నుంచి ఆ వాగ్దానాలను నెరవేర్చే స్థాయికి మెరుగుపరచడంతో పాటు 2047 కల్లా 'వికసిత్ భారత్' లక్ష్య సాధనకు కూడా బాట వేస్తోంది."

# స్పీడ్ స్కేటింగ్ ప్రపంచ చాంపియన్‌షిప్స్ - 2025లో స్వర్ణాన్ని గెలిచిన శ్రీ ఆనంద్‌కుమార్ వేల్‌కుమార్.. అభినందనలు తెలిపిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18:స్పీడ్ స్కేటింగ్ ప్రపంచ చాంపియన్‌షిప్స్ – 2025లో భాగంగా నిర్వహించిన 'సీనియర్ పురుషుల 1000 మీటర్ల స్ప్రింట్ పోటీ'లో స్వర్ణ పతకాన్ని శ్రీ ఆనంద్‌కుమార్ వేల్‌కుమార్ గెలిచిన సందర్భంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆయనకు అభినందనలు తెలిపారు. "ఆయన కనబరిచిన దృఢచిత్తం, వేగం, ఉత్సాహం.. ఇవే స్కేటింగ్‌లో భారత ప్రప్రథమ ప్రపంచ చాంపియన్‌గా నిలిపాయి. ఆయన సాధించిన ఈ విజయం ఎంతో మంది యువజనులకు స్ఫూర్తినిస్తుంది" అని శ్రీ మోదీ ప్రశంసించారు.

సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ప్రధానమంత్రి ఈ రోజు ఒక సందేశాన్ని పొందుపరుస్తూ, ఇలా పేర్కొన్నారు:

"స్పీడ్ స్కేటింగ్ ప్రపంచ చాంపియన్‌షిప్స్ – 2025లో భాగంగా నిర్వహించిన 'సీనియర్ పురుషుల 1000 మీటర్ల స్ప్రింట్ పోటీ'లో స్వర్ణ పతకాన్ని గెలిచిన ఆనంద్‌కుమార్ వేల్‌కుమార్‌ను చూస్తే గర్వంగా ఉంది. ఆయన చాటిన దృఢచిత్తం, వేగం, ఉత్సాహం.. ఇవి స్కేటింగ్‌లో భారత ప్రప్రథమ ప్రపంచ చాంపియన్‌గా ఆయనను నిలబెట్టాయి. ఆయన సాధించిన ఈ విజయం ఎంతో మంది యువజనులకు స్ఫూర్తిని ఇస్తుంది. ఆయనకు ఇవే అభినందనలు. రాబోయే కాలంలో ఆయన మరింత రాణించాలని నేను ఆకాంక్షిస్తున్నాను."

# స్థల సేకరణకు రెవెన్యూ కసరత్తు

## -ఎస్ పురంలో కలెక్టర్ పరిశీలన

చిత్తూరు, సెప్టెంబర్ 18:చిత్తూరు జిల్లాలో పరిశ్రమలకు అవసరమైన స్థలాన్నిఎస్ ఆర్ పురం మండలంలో చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఏపీఐఐ ప్రభుత్వ, డీ కే టీ, ప్రైవేట్ భూ సేకరణకు స్థలాన్నిపరిశీలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైతులతో



జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. త్వరలో జిల్లాలో పరిశ్రమల సెక్టార్లలో పారిశ్రామిక పార్కులు రాబోతున్నాయని తెలిపారు.

అందులో భాగంగా జీడి నెల్లూరు సీద్వారా స్థల పరిశీలనకు సూచనలు జారీ చేసిందన్నారు.ఎస్ ఆర్ పురం మండలం పాతపాలెం, 56- కన్నికా పురం, జీఎంఆర్ పురం రెవెన్యూ గ్రామాలలో 1,000 ఎకరాల చర్చించామని, మరిన్నిసార్లు పరిశీలిస్తామన్నారు. ఈ పర్యటనలో ఏపీఐఐ సీజెడ్ ఎం. సుబ్బారావు, ఎస్ ఆర్ పురం తహశీల్దార్ లోకనాథ పిళ్ళై పాల్గొన్నారు.

# వ్యాపారులు దూరం

## -లాటరీలు వేసిన ఎక్సైజ్

అమరావతి, సెప్టెంబర్ 18: నూతన మద్యం పాలసీలో భాగంగా రెండవ దఫా రీ నోటిఫికేషన్ మేరకు అనంతపురం జిల్లాలో 9 బార్లకు నోటిఫికేషన్ ఇవ్వగా, రెండు బార్లకు మాత్రమే దరఖాస్తులు వచ్చాయి.

కళ్యాణదుర్గం, గుత్తి లో రెండు బార్లకు అభ్యర్థి ఎంపికకు లాటరీ పద్ధతిలో జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ శాఖ అనంతపురం కార్యాలయంలో గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆధ్వర్యంలో పారదర్శకం గా దరఖాస్తుదారుల సమక్షంలో నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లాటరీ పద్ధతిలో ఎంపికైన అర్హులకు అంగీకార పత్రాన్ని అందజేశారు.



ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగ మద్దయ్య, ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.రామమోహన్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి సహకరించండి

## -మంత్రి నారా లోకేష్ కు ఎమ్మెల్యే బొజ్జల వినతి

అమరావతి, సెప్టెంబర్ 18:: క్రీస్తుపూర్వం రెండు మూడు శతాబ్దాల కిందట నిర్మితమైన భారత దేశంలో తొలి శివాలయం గుడిమల్లం శ్రీ ఆనంద వల్లి సమేత శ్రీ పరశు రామేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి సహకరించాల్సిందిగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కు విన్నవించారు. ఆలయం చరిత్ర గురించి బుక్ లెట్‌ను నారా లోకేష్‌కు అందించిన ఎమ్మెల్యే బొజ్జల ఆలయ ప్రాశస్త్యం గురించి వివరించారు. ఆలయం అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఆలయాన్నిమరింత అభివృద్ధి చేస్తామ ని నారా లోకేష్ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ చరిత్ర గురించి ఉన్నపుస్తకాన్నిక్షుణ్ణంగా పరిశీలించారు.

# ఇంటర్నెట్ వేదికగా అక్టోబర్ 2 వరకు ప్రధానమంత్రికి వచ్చిన సుమారు 1300 బహుమతుల వేలం: శ్రీ గజేంద్ర సింగ్ షెకావత్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18:న్యూఢిల్లీ లోని జాతీయ ఆధునిక చిత్రకళా ప్రదర్శనశాల (ఎన్ జీఎంఏ) నిర్వహిస్తున్న ప్రధానమంత్రి మెమెంటోల ఇ-వేలం 7వ ఎడిషన్ ప్రారంభాన్ని భారత ప్రభుత్వ సాంస్కతిక మంత్రిత్వ శాఖ ఇవాళ ప్రకటించింది. కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి శ్రీ గజేంద్ర షెకావత్ ఎన్ జీఎంఏలో ఈ విషయాన్ని వెల్లడించారు.

పలు సందర్భాల్లో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అందుకున్న 1300కు పైగా బహుమతులను 17 సెప్టెంబర్ 2025 నుంచి ఆన్ లైన్ లో వేలానికి ఉంచుతున్నట్లు కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి శ్రీ గజేంద్ర షెకావత్ తెలిపారు. ఇవాళ న్యూఢిల్లీలో ప్రధానమంత్రి మెమెంటోల ఇ-వేలం 7వ ఎడిషన్ సందర్భంగా శ్రీ షెకావత్ మాట్లాడుతూ.. వేలానికి ఉంచుతున్న వస్తువుల్లో పెయింటింగ్స్, కళాఖండాలు, శిల్పాలు, దేవతామూర్తుల విగ్రహాలు, కొన్ని క్రీడా వస్తువులున్నట్లు చెప్పారు.

మొదటిసారిగా 2019లో వేలం నిర్వహించారు. అప్పటినుంచి, ప్రధానమంత్రికి బహుకరించిన వేలాది వస్తువులను వేలం వేయడం ద్వారా సుమారు రూ.50 కోట్లకు నిధులను సేకరించి, వాటిని నమామి గంగే ప్రాజెక్టుకు వినియోగించారు. ఒక గొప్ప లక్ష్యం కోసం తన మెమెంటోల ను వినియోగిస్తున్న మొదటి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ.

సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2, 2025 వరకు అధికారిక వెబ్ సైట్ www.pmmeme ntos.gov.in లో ఈ ఏడాదికి సంబంధించిన 1,300కు పైగా వస్తువులు వేలానికి అందుబాటులో ఉంటాయి.

ఈ బహుమతుల సేకరణ భారత సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తుంది. ఇందులో సాంప్రదాయ కళలు, పెయింటింగ్స్, శిల్పాలు, హస్త కళలు, గిరిజన కళాఖండాలు, గౌరవ మర్యాదలకు సూచికగా సమర్పించిన బహుమతులున్నాయి. వాటిల్లో కొన్ని ముఖ్యమైనవి.పారిస్ పారాలింపిక్స్ 2024లో పాల్గొన్న భారత పారా-అథ్లెట్లు బహుకరించిన క్రీడా జ్ఞాపికలు ఈ ఎడిషన్ లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచా యి. ఇవి భారత క్రీడల్లోని స్థిరత్వం, నైపుణ్యం, ఓటమినెరుగని స్ఫూర్తినీ సూచిస్తాయి.ప్రస్తుతం వస్తువులను జాతీయ ఆధునిక చిత్రకళా ప్రదర్శ నశాల (ఎన్ జీఎంఏ)లో ప్రదర్శనకు ఉంచారు. సందర్శకులు వాటిని చూసి, ఆన్ లైన్ వేలంలో పాల్గొనవచ్చు. గతంలోలాగే ఈ-వేలం ద్వారా వచ్చే ఆదాయం నమామి గంగే ప్రాజెక్టుకు కేటాయిస్తారు. గంగానది వ్యవస్థను పునరుద్ధరించటం, పరిరక్షించటం, కాపాడటం ఈ ప్రాజెక్టు లక్ష్యం. ఈ ఈ-వేలం పౌరులకు చారిత్రక వస్తువులను సొంతం చేసుకునే అవకాశమివ్వటమే కాక పవిత్ర గంగా నదిని సంరక్షించే గొప్ప కార్యక్రమంలో భాగమయ్యే అదృష్టాన్ని కల్పిస్తుంది.

# తమిళనాడు, అస్సాం రాష్ట్రాల్లోని గ్రామీణ స్థానిక సంస్థలకు రూ. 342 కోట్లకు పైగా 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదల

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18:కేంద్ర ప్రభుత్వం 2025?26 ఆర్థిక సంవత్సరం కోసం గ్రామీణ స్థానిక సంస్థలకు 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేసింది. తొలి విడతగా 2025-26 ఆర్థిక సంవత్సరం కోసం తమిళనాడుకు రూ.127.586 కోట్ల విలువైన అన్‌టైడ్ గ్రాంట్లను (అర్హత గల 2901 గ్రామ పంచాయతీలు, 74 మండల పంచాయతీలు, 9 జిల్లా పంచాయతీలు) విడుదల చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరం కోసం అస్సాం రాష్ట్రానికి రూ.214.542 కోట్లు (అర్హత గల 2192 గ్రామ పంచాయతీలు, 156 మండల పంచాయతీలు, 27 జిల్లా పరిషత్‌లు) పంపిణీ చేశారు.

పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ, జల్ శక్తి మంత్రిత్వ శాఖ (తాగునీరు-పారిశుద్ధ్య విభాగం) ద్వారా గ్రామీణ స్థానిక సంస్థలు (ఆర్‌ఎల్‌బీలు), పంచాయతీ రాజ్ సంస్థల (పీఆర్‌ఐల) కోసం రాష్ట్రాలకు 15వ ఆర్థిక సంఘ నిధులను విడుదల చేయాలని భారత ప్రభుత్వం సిఫార్సు చేస్తుంది. వీటిని ఆర్థిక మంత్రిత్వ శాఖ విడుదల చేస్తుంది. కేటాయించిన నిధుల కోసం సిఫార్సులు చేసి, ఆర్థిక సంవత్సరంలో 2 విడతలుగా విడుదల చేస్తారు. రాజ్యాంగంలోని పదకొండో షెడ్యూల్‌లో పొందుపరచిన ఇరవై తొమ్మిది (29) అంశాల కింద జీతాలు, ఇతర నిర్వహణ ఖర్చులు మినహా ప్రాంత-నిర్దిష్ట అవసరాల కోసం ఆర్‌ఎల్‌బీలు, పీఆర్‌ఐలు ఈ అన్‌టైడ్ నిధులను ఉపయోగిస్తాయి. టైడ్ గ్రాంట్లను (ఎ) పారిశుద్ధ్యం, ఓడీఎఫ్ స్థితి నిర్వహణ వంటి ప్రాథమిక సేవలకు ఉపయోగించవచ్చు. ఇందులో ముఖ్యంగా మానవ విసర్జితాల నిర్వహణ, గృహ వ్యర్థాల నిర్వహణ, శుద్ధి కోసం నిధులను ఉపయోగించవచ్చు (బి) తాగునీటి సరఫరా, వర్షపు నీటి సంరక్షణ, నీటి రీసైక్లింగ్ వంటి పనుల కోసం ఉపయోగించవచ్చు.

# 14 రోజుల హుండీ ఆదాయం ఎంతంటే..

## -అమ్మకు భక్తి, ప్రేమతో బంగారం వెండితో పాటు విలువైన డాలర్లు బహూకరణ
## -ఈవో శీనా నాయక్ ఆధ్వర్యంలో
## -14 రోజులకు గాను 48 హుండీల లెక్కింపు



అమరావతి, సెప్టెంబర్ 18:ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే రెండో అతిపెద్ద దేవాలయమైన విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో కొలువై ఉన్న కనకదుర్గమ్మ వారికి భక్తులు కానుకల వర్షం కురిపించారు. నిత్యం వేల సంఖ్యలో అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులు అమ్మవారికి భక్తి, ప్రేమతో వివిధ రూపాలలో కానుకలను సమర్పిస్తుంటారు.

ఆలయ ప్రాంగణంలోని మహామండపం ఆరవ అంతస్తులో ఈవో శీనా నాయక్ ఆధ్వర్యంలో గురువారం గడిచిన 14 రోజులకు గాను ఆలయంలోని 48 హుండీలను అధికారులు లెక్కించారు. హుండీలు తెరిచి లెక్కించగా అందులో రూ.2,17,98,528/- నగదు, బంగారం 235 గ్రాములు, వెండి కేజీ 3-970 గ్రాములు భక్తులు అమ్మవారికి కానుకల రూపంలో సమర్పించుకున్నారు.

అలాగే దేశ విదేశాలకు చెందిన భక్తులు అమ్మవారికి విదేశీ కరెన్సీ ని కూడా కానుకల రూపంలో చెల్లించారు. వీటిలో పలు దేశాల విదేశీ కరెన్సీ వచ్చియున్నవి. యు.ఎస్.ఎ 321 డాలర్లు, సింగపూర్ డాలర్లు -10, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ది యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దిర్హామ్స్- 35, సౌదీ రియాల్స్-25, ఒమన్ బైసా - 200, ఖతార్రియాల్స్ - 24, మలేషియా రింగిట్- 2, యూరోప్యూరోలు - 65, కువైట్ దీనార్-5.1/2, హాంగ్‌కాంగ్ డాలర్లు- 500, థాయిలాండ్ బాట్ ? 40, బహ్రెయిన్ దీనార్ - 11 లు ఉన్నాయి. ఈ హుండీ లెక్కింపులో ఆలయ సిబ్బంది, అధికారులు, వన్ టౌన్ పోలీస్ సిబ్బంది, ఎస్పీఎఫ్ సిబ్బందితో పాటు పర్యవేక్షణ అధికారులు పాల్గొన్నారు.

# నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్‌లో 2025-26 సంవత్సరానికి నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పథకం కింద దరఖాస్తుల గడువు ఈ నెల 30 వరకు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18: 2025-26 సంవత్సరానికి నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ స్కీమ్ (ఎన్ఎమ్ఎమ్ఎస్ఎస్) కోసం ఎంపికైన ప్రతిభావంతులైన విద్యార్థులు నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్ (ఎన్ఎస్‌పీ)లో దరఖాస్తులు సమర్పించేందుకు గడువును ఈ నెల 30వ తేదీ వరకు పొడిగించారు.

విద్యార్థులు దరఖాస్తులను సమర్పించడం కోసం ఎన్ఎస్‌పీ పోర్టల్ జూన్ 2వ తేదీ నుంచి అందుబాటులో ఉంది. ఈ ప్రాజెక్ట్ సంవత్సరం 2025-26లో ఎంపికైన విద్యార్థులు మొదట ఎన్ఎస్‌పీలో వన్-టైమ్ రిజిస్ట్రేషన్ (ఓటీఆర్) పూర్తి చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత వారు ఎంచుకున్న స్కాలర్‌షిప్ పథకానికి దరఖాస్తు చేసుకోవాలి. ఎన్ఎస్‌పీలో రిజిస్ట్రేషన్ కోసం తరచుగా అడిగే ప్రశ్నల వివరాలు https://scholarships.gov.in/studentFAQs పై అందుబాటులో ఉంటాయి.

విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని పాఠశాల విద్య-అక్షరాస్యత విభాగం అమలు చేసే 'నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్‌షిప్ పథకం' ద్వారా.. ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులు ప్రాథమిక స్థాయితో అంటే 8వ తరగతి తర్వాత చదువు మానేయడాన్ని అరికట్టడం కోసం, వారు ఉన్నత మాధ్యమిక స్థాయి అంటే 12వ తరగతి వరకు చదువును పూర్తి చేసేలా ప్రోత్సహించడం కోసం ఈ స్కాలర్‌షిప్‌లను అందిస్తారు.

రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు నిర్వహించే స్కాలర్‌షిప్ అర్హత పరీక్షలో ఉత్తీర్ణులైన తొమ్మిదో తరగతి విద్యార్థులకు ఈ పథకం కింద ప్రతి సంవత్సరం ఒక లక్ష కొత్త ఉపకార వేతనాలను అందిస్తారు. చదువులో విద్యార్థి ప్రతిభ ఆధారంగా 10 నుంచి 12వ తరగతి వరకు పునరుద్ధరణ విధానంలో ఈ స్కాలర్‌షిప్ కొనసాగిస్తారు. రాష్ట్ర ప్రభుత్వ, ప్రభుత్వ-ఎయిడెడ్, స్థానిక సంస్థలకు చెందిన పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. ఈ పథకం కింద ప్రతి విద్యార్థికి సంవత్సరానికి అందించే స్కాలర్‌షిప్ మొత్తం రూ. 12000.

భారత ప్రభుత్వం విద్యార్థులకు అందించే స్కాలర్‌షిప్ పథకాల కోసం వన్-స్టాప్ ప్లాట్‌ఫామ్ అయిన నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్ (ఎన్ఎస్‌పీ) ద్వారా ఈ ఎన్ఎమ్ఎమ్ఎస్ఎస్‌ను అమలు చేస్తున్నారు. ఆగస్టు 30వ తేదీ నాటికి 85,420 కొత్త, 1,72,027 పునరుద్ధరణ దరఖాస్తులను సమర్పించారు.

ఎన్ఎమ్ఎమ్ఎస్ఎస్ స్కాలర్‌షిప్‌లను డీబీటీ విధానాన్ని అనుసరించి పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (పీఎఫ్ఎమ్ఎస్) ద్వారా ఎంపిక చేసిన విద్యార్థుల బ్యాంకు ఖాతాలకు ఎలక్ట్రానిక్ బదిలీ విధానంలో నేరుగా పంపిణీ చేస్తారు. స్కాలర్‌షిప్ పొందేందుకు అర్హత కోసం విద్యార్థుల తల్లిదండ్రుల ఆదాయం సంవత్సరానికి రూ. 3.50 లక్షలకు మించకూడదు. స్కాలర్‌షిప్ అవార్డు కోసం ఎంపిక పరీక్షకు హాజరు కావడానికి 7వ తరగతి పరీక్షలో కనీసం 55 శాతం మార్కులుగానీ, తత్సమాన గ్రేడ్ గానీ కలిగి ఉండాలి (ఎస్సీ/ఎస్టీ విద్యార్థులకు 5 శాతం సడలింపు ఉంటుంది).

ఎన్ఎస్‌పీ పోర్టల్‌లో ఎంపిక చేసిన విద్యార్థుల స్కాలర్‌షిప్ దరఖాస్తులను రెండు స్థాయిల్లో ధ్రువీకరిస్తారు. లెవల్-1 (ఎల్1) ధ్రువీకరణ ఇనిస్టిట్యూట్ నోడల్ ఆఫీసర్ (ఐఎన్ఓ) వద్ద, లెవల్-2 (ఎల్2) ధ్రువీకరణ జిల్లా నోడల్ ఆఫీసర్ (డీఎన్ఓ) వద్ద జరుగుతుంది. ఐఎన్ఓ స్థాయి (ఎల్1) ధ్రువీకరణకు గడువు 15.10.2025, డీఎన్ఓ స్థాయి (ఎల్2) ధ్రువీకరణకు గడువు 31.10.2025గా ఉంది.

# క్రెడిట్ కార్డు యూజర్లకు షాక్.. ఇక రెంట్ పేమెంట్స్ బంద్..!

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18:క్రెడిట్ కార్డు యూజర్లకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ భారీ షాక్ తగిలింది. భారత్‌లోని ప్రముఖ ఫిన్‌టెక్ కంపెనీలైన ఫోన్‌పే, పేటీఎం, క్రెడ్ సహా పలు యాప్‌లలో క్రెడిట్ కార్డు రెంట్ పేమెంట్స్ సర్వీస్‌ను నిలిపివేశాయి. ఆర్‌బీఐ ఆదేశాల నేపథ్యంలో సర్వీసులను నిలిపివేశాయి. సెప్టెంబర్ 15న ఆర్‌బీఐ జారీ చేసిన పేమెంట్ అగ్రిగేటర్ పేమెంట్ గేట్‌వే మార్గదర్శకాల మేరకు ఆయా కంపెనీలు ఈ నిర్ణయం తీసుకున్నది. ఆయా నిబంధనలు ఆర్‌బీఐ కఠినతరం చేసింది. ఆయా సంస్థలతో నేరుగా సంబంధం లేని సంస్థలకు చెల్లింపులను సులభతరం చేయకూడదంటూ మార్గదర్శకాల్లో ఆర్‌బీఐ ఆదేశాలు జారీ చేసింది. కేవైసీ వెరిఫికేషన్ పూర్తయిన మర్చంట్స్‌కు మాత్రమే చెల్లింపుల ప్రాసెస్ చేయాలని మార్గదర్శకాల్లో పేర్కొంది. రెంట్ పేమెంట్స్ విషయంలో ఎవరూ రిజిస్టర్డ్ వ్యాపారులు కాకపోవడంతో ఆయా కంపెనీలు రెంట్‌పేమెంట్స్‌ను నిలిపివేయాల్సిన పరిస్థితి ఎదురైంది. వాస్తవానికి చాలామంది క్రెడిట్ కార్డు యూజర్లు రెంట్ ఆప్షన్‌తో డబ్బులను ఖాతాలకు మళ్లించి వాడుకునే విషయం తెలిసిందే. దాంతో వారందరికీ ఈ నిర్ణయంతో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది.

వాస్తవానికి ఫిట్‌టెక్ కంపెనీలు అందిస్తున్న రెంట్ సేవలను ఉపయోగించుకొని చాలామంది డబ్బులను బ్యాంకులకు మళ్లిస్తున్నట్లుగా ఇప్పటికే చాలా బ్యాంకులు గుర్తించాయి. ఈ క్రమంలోనే హెచ్‌డీఎఫ్‌సీ జూన్ 26న క్రెడిట్ కార్డ్ కస్టమర్లకు పంపిన ఈ మెయిల్‌లో ఫిన్‌టెక్ యాప్‌ల ద్వారా క్రెడిట్ కార్డులను ఉపయోగించి చేసే అద్దె చెల్లింపులపై ప్రతి లావాదేవీకి రూ.3వేల నుంచి ఒకశాతం వరకు రుసుమును విధించనున్నట్లు తెలిపింది. అంతకుముందు ఐసీఐసీఐ బ్యాంక్, ఎస్‌బీఐ రెంట్ పేమెంట్స్‌పై రివార్డ్ పాయింట్లను నిలిపివేశాయి. మార్చి 2024 నుంచి ఫోన్‌పే, పేటీఎం, మొబిక్విక్, ఫ్రీచార్జ్, అమెజాన్ పే వంటి ఫిన్‌టెక్ కంపెనీలు క్రెడిట్‌కార్డుల ద్వారా అద్దె చెల్లింపుల స్వీకరణను నిలిపివేశాయి. అయితే, కొన్ని వినియోగదారులకు మరిన్ని కేవైసీని చేయడంతో తిరిగి రెంట్ పేమెంట్ చేసే అవకాశం కల్పించాయి. క్రెడిట్ కార్డులను ఉపయోగించి భారీగా అద్దె చెల్లింపులు చేస్తుండడంతో ఆర్‌బీఐ ఈ ఆదేశాలు జారీ చేసింది. ఆర్‌బీఐ ఆదేశాలతో ఇకపై ఆయా యాప్‌లను ఉపయోగించి రెంట్ పేమెంట్స్ అవకాశం ఉండదు. ఈ క్రమంలో క్రెడిట్ కార్డు వినియోగదారులు తీవ్ర ఇబ్బందులుపడే అవకాశం ఉంది. ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాల్సిన పరిస్థితి ఎదురైంది.

# రైతులకు ఇబ్బంది కలగకుండా యూరియా పంపిణీ చేయాలి

## - ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్



వరంగల్, సెప్టెంబర్ 18: సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని, రైతులకు ఇబ్బంది కలగకుండా పంపిణీ చేయాలని ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘాన్ని ఇంచార్జ్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. భౌతిక నిల్వలతో పాటు స్టాక్ రిజిస్టర్, రైతు వారి సేల్ రిజిస్టర్‌ను పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సక్రమంగా యూరియా పంపిణీ చేయాలన్నారు.

ఇప్పటివరకు బచ్చన్నపేట మండలంలోని తొమ్మిది కేంద్రాల ద్వారా, సబ్ సెంటర్ల ద్వారా రైతులందరికీ యూరియా సరఫరా చేస్తామన్నారు. బచ్చన్నపేట మండలానికి ఇప్పటివరకు వివిధ డీలర్ల ద్వారా 848 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు సరఫరా జరిగిందన్నారు. సెప్టెంబర్ మాసానికి గాను బచ్చన్నపేట మండలానికి 270 మెట్రిక్ టన్నుల యూరియా అవసరానికి గాను ఇప్పటివరకు 198 మెట్రిక్ టన్నుల యూరియా మంజూరు అయ్యిందన్నారు.

అనంతరం ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించి.. ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ , ఇందిరమ్మ ఇళ్ల గురించి సంబంధిత అధికారులతో సమీక్షించి వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీపీవో నాగపూరి స్వరూపరాణి, ఎంపీడీవో మమతా బాయి, ఎంపీఓ మల్లికార్జున్, మండల వ్యవసాయ అధికారి విద్యాకర్ రెడ్డి, ఏ ఈ ఓ లు పాల్గొన్నారు.

# "ఆపరేషన్ వీడ్ అవుట్" కింద మాదకద్రవ్యాల అక్రమ రవాణా ముఠాలపై కొనసాగుతోన్న డీఆర్ఐ దాడులు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18:దేశవ్యాప్తంగా కొనసాగుతోన్న "ఆపరేషన్ వీడ్ అవుట్"లో భాగంగా డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) 2025 సెప్టెంబర్ 13, 14 తేదీలలో ముంబయిలోని శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో 39.2 కిలోల హైడ్రోఫోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకుంది. మాదక ద్రవ్యాల నిరోధక చట్టం (ఎన్‌డీపీఎస్)- 1985 నిబంధనల ప్రకారం సమన్వయంతో నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసింది.

నిఘా వర్గాల నిర్దిష్ట సమాచారం మేరకు డీఆర్ఐ అధికారులు బ్యాంకాక్ నుంచి వస్తోన్న ఇద్దరు భారతీయులను అడ్డుకొని వాళ్ల చెక్-ఇన్ బ్యాగేజీని క్షుణ్ణంగా పరిశీలించారు. అందులో ఉన్న 39.2 కిలోల హైడ్రోఫోనిక్ గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. అప్రమత్తంగా వ్యవహరించిన అధికారులు వెంటనే ఆ గంజాయిని తీసుకునేందుకు ఉద్దేశించిన వ్యక్తిని అరెస్టు చేశారు.

మరొక కేసులో కూడా నిర్దిష్ట నిఘా సమాచారం ఆధారంగా బ్యాంకాక్ నుంచి ముంబయికి అక్రమంగా తరలిస్తోన్న సుమారు 7.8 కిలోల బరువున్న హైడ్రోఫోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌డీపీఎస్ చట్టం- 1985 నిబంధనల ప్రకారం ఇద్దరు ప్రయాణికులను అరెస్టు చేశారు.

2025 ఆగస్టు 26 నుంచి సెప్టెంబర్ 12 వరకు థాయిలాండ్‌లోని బ్యాంకాక్ నుంచి భారత్‌లోకి అక్రమంగా రవాణా అవుతున్న 61.67 కిలోల హైడ్రోఫోనిక్ గంజాయిని జైపూర్, లక్నో, కోల్‌కతాతో సహా దేశంలోని వివిధ ప్రాంతాలలో డీఆర్ఐ స్వాధీనం చేసుకుంది.

2025 ఆగస్టు 20, 21 తేదీలలో దేశవ్యాప్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో దాదాపు రూ. 72 కోట్ల విలువైన 72.024 కిలోల హైడ్రోఫోనిక్ గంజాయిని డీఆర్ఐ స్వాధీనం చేసుకుంది. రూ. 1.02 కోట్ల నగదును కూడా స్వాధీనం చేసుకుంది. ఎన్‌డీపీఎస్ చట్టం- 1985 నిబంధనల ప్రకారం ఫైనాన్సియర్లు, ఒక సూత్రధారితో సహా అయిదు మందిని అరెస్టు చేసింది.

గత సంవత్సరం కాలంగా థాయిలాండ్ నుంచి వివిధ విమానాశ్రయాల ద్వారా భారత్‌లోకి హైడ్రోఫోనిక్ గంజాయిని అక్రమంగా రవాణా చేసే ప్రయత్నాలు బాగా పెరిగాయి. దేశంలో హైడ్రోఫోనిక్ గంజాయి మొక్కలను అక్రమంగా రవాణా చేస్తోన్న డ్రగ్ సిండికేట్లపై డీఆర్ఐ కఠినంగా వ్యవహరిస్తూనే ఉంది. ఇది నషా ముక్త భారత్ అనే కేంద్ర ప్రభుత్వ దార్శనికతను బలోపేతం చేస్తోంది.

# డీహెచ్ఆర్, ఐసీఎంఆర్ ప్రధాన కేంద్రంతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న ఐసీఎంఆర్ 27 సంస్థల్లో ఈ ప్రచార ఉద్యమం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18:ఆరోగ్య పరిశోధన విభాగం (డీహెచ్ఆర్) స్వచ్ఛత విషయంలో తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తోంది.. డీహెచ్ఆర్ తన స్వచ్ఛత పద్ధతులకు సంస్థాగత రూపునివ్వడానికీ, ఐసీఎంఆర్ ప్రధాన కేంద్రంతో పాటు దేశమంతటా ఉన్న 27 సంస్థల్లోనూ పరిష్కారం కాకుండా మిగిలిపోయిన వ్యవహారాలను చక్కబెట్టడానికీ ఒక 'స్పెషల్ క్యాంపెయిన్ 5.0'ను నిర్వహించనుంది.

డిపార్ట్‌మెంటు ఈ సంవత్సర ప్రచార ఉద్యమంలో ప్రధానంగా ఎలక్ట్రానిక్ వ్యర్థాల (ఈ-వేస్ట్)ను తొలగించడంపై శ్రద్ధ తీసుకొంటూ సన్నాహక దశలోనూ, అమలు దశలోనూ అవసరమైన చర్యలను చేపడుతుంది. క్యాంపెయిన్ అమలు దశలో, అంటే వచ్చేనెల (అక్టోబరు) 2 మొదలు 31 తేదీ మధ్య కాలంలో ఈ-వేస్ట్‌ను గుర్తించి, తొలగించాలంటూ ఆదేశాలను ఇప్పటికే జారీ చేశారు.ఆరోగ్య పరిశోధన విభాగం ఐసీఎంఆర్, దేశం నలుమూలలా విస్తరించిన దాని 27 సంస్థల సహకారంతో కార్యాలయాలలో సమగ్ర స్వచ్ఛతను మెరుగుపరిచే దిశగా శ్రద్ధ తీసుకొంటుంది. పీఎంఓలోను, ఎంపీలకు సంబంధించి కొలిక్కిరాకుండా ఉన్న వ్యవహారాలను పరిష్కరించడంతో పాటు రికార్డుల నిర్వహణ వ్యవస్థలను పటిష్ఠపరడంపై దృష్టిపెడుతుంది. డిపార్ట్‌మెంటు ఈ విషయంలో ఒక ఆఫీస్ మెమొరాండాన్ని నిన్న (ఈ నెల 15న) జారీ చేసింది.

'ప్రత్యేక ప్రచార ఉద్యమం-5.0'లో భాగంగా, సన్నాహక దశలో గుర్తించిన లక్ష్యాలను సాధించడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తారు. ఆరోగ్య పరిశోధన విభాగానికి సంబంధించిన అన్ని కార్యాలయాల్లో పూర్తి స్వచ్ఛతను సాధించే దిశగా కృషి చేస్తారు. ప్రచార ఉద్యమ ప్రగతిని నోడల్ అధికారి పర్యవేక్షిస్తుంటారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్యవైశ్య విద్యార్థులకు ప్రతిభాపురస్కారాలు




వరంగల్, సెప్టెంబర్ 18: హనుమకొండ ఆర్యవైశ్య అఫీషియల్స్-అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన ఆర్యవైశ్య విద్యార్థులకు 2025 ఈనెల 28వ తేదీ ఆదివారం సాయంత్రం 4 గంటలకు ఆవోపా భవనంలో బంగారు పతకాలను అందజేస్తామని అవోపా అధ్యక్షులు దొంతుల ఈశ్వరయ్య తెలిపారు. గురువారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో వారు వివరాలు వెల్లడించారు.

2024 -25 విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణులైన ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన విద్యార్థులు 10వ తరగతి నుంచి పీజీ, పీహెచ్డ్ వరకు ఉన్న అన్ని కోర్సులకు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు.

ఆసక్తిగల విద్యార్థులు హనుమకొండ సుబేదారిలోని అవోపా కార్యాలయంలో దరఖాస్తు పత్రాలను సమర్పించాలని తెలిపారు. ఒక్కొక్క కోర్సులలో, అందిన దరఖాస్తులలో అత్యధిక మార్కులు సాధించిన ఆర్యవైశ్య విద్యార్థులకు బంగారు పతకాలు ప్రధానం చేయడం జరుగుతుందని, మొత్తం 61 బంగారు పతకాలను ప్రధానం చేస్తామని తెలిపారు.

25లోపు దరఖాస్తుతో పాటు విద్యార్థి మార్కుల జాబితా, ర్యాంక్‌కార్డు, ఫోటో, ఆధార్‌కార్డు జతచేసి అందజేయాలని, మరిన్ని వివరాలకు 70930 35699 నెంబర్‌ని సంప్రదించాలని తెలిపారు. ఈ సమావేశంలో అవోపా కార్యదర్శి కమటాల భాస్కరరావు, కోశాధికారి గంపా సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గన్ను సురేందర్, పీఆర్వో పబ్బతి నాగభూషణం, విద్యాకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి : తాసీల్దార్ రమేశ్

ఖమ్మం, సెప్టెంబర్ 18: ఉసిరికాయలపల్లి (శాంతినగర్) సమీకృత గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను గురువారం సింగరేణి మండల తాసీల్దార్ అనంతుల రమేశ్ తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాసిరకపు కూరగాయలతో వంటలు చేయవద్దన్నారు. నాణ్యమైన వస్తువులను కొనుగోలు చేసి భోజనాన్ని అందించాలన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారైనా సహించేది లేదని, విద్యతో పాటు నాణ్యమైన ఆహారాన్ని అందించాల్సిన బాధ్యత వార్డెన్ పై ఉందన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందించాలని పేర్కొన్నారు. ఆయన వెంట పాఠశాల హెచ్ఎం బి.ధర్మా, జి.నాగరాజు, టి.వెంకటరమణ, ఉపాధ్యాయులు ఎం.బావు సింగ్, బి.రాందాస్, బానుచందర్, రవి, సోమ్లా, రాములు పాల్గొన్నారు.

# స్వచ్ఛతయే మన నినాదం.. ఆరోగ్యమే అన్నింటికన్నా ప్రధానం

## ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్

వరంగల్, సెప్టెంబర్ 18: స్వచ్ఛతయే మన నినాదం.. ఆరోగ్యమే అన్నింటికన్నా ప్రధానం అని ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2వ లో విద్యార్థులు, మహిళా సంఘ సభ్యులు, గ్రామ ప్రజలచేత మానవ హారం, ర్యాలీ, స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జిల్లా పరిషత్ అందుకు ప్రతి ఒక్కరు స్వచ్ఛత పాటించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. పాఠశాలలో స్వచ్ఛత పై నిర్వహించిన




తారీఖు వరకి నిర్వహిస్తున్న స్వచ్ఛతా హీ సేవ -2025 పక్షోత్సవాలలో భాగంగా బచ్చన్నపేట మండల కేంద్రంలో నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన బచ్చన్నపేట ప్రధాన కూడలి హైస్కూల్లో సుమారు 600 మంది తో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛతయే మన నినాదం ఆరోగ్యమే అన్నింటికన్నా ప్రధానం అని అన్నారు. రంగోళి, చిత్రలేఖనం పోటీల నిర్వహించి విజేతలకి బహుమతులని ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో డీపీవో స్వరూపరాణి ఎస్‌బీఎం కర్ణాకర్, ఎంపీడీఓ, మమతా బాయి, ఎంపీవో మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 2 వరకు 'చలో జీతే హై' ప్రదర్శన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18:స్వామి వివేకానందుని తత్వం.. "బస్ వహీ జీతే హై, జో దూస్రో కే లియే జీతే హై" స్ఫూర్తిగా రూపొందించిన, జాతీయ పురస్కారం గెలుచుకున్న "చలో జీతే హై" చిత్రం దేశవ్యాప్తంగా రీరిలీజ్ కోసం సిద్ధమైంది. ఈ చిత్రం 2018లో అత్యధికంగా వీక్షించిన లఘు చిత్రాల్లో ఒకటిగా విమర్శకుల ప్రశంసలు పొందింది. ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు దేశవ్యాప్తంగా పీవీఆర్ ఐనాక్స్, సినీపోలిస్, రాజన్స్, మిరాజ్ సహా దాదాపు 500 సినిమా హాళ్లలో, లక్షలాది పాఠశాలల్లో ఈ చిత్రాన్ని ప్రదర్శిస్తారు.

### యువ హృదయాలకు స్ఫూర్తిదాయకం

ఈ చిత్రం రీరిలీజ్ సందర్భంగా 'చలో జీతే హై: సేవా కా సన్మాన్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా పాఠశాలలు, సమాజంలోని 'సైలెంట్ హీరోస్' అంటే వాచ్‌మెన్, క్లీనింగ్ సిబ్బంది, డ్రైవర్లు, కర్మచారులు, మన దైనందిన జీవితం సజావుగా సాగడానికి నిశ్శబ్దంగా దోహదపడే వారిని సగౌరవంగా సత్కరిస్తారు. 'సైలెంట్ హీరోస్'తో కలిసి విద్యార్థులు ఈ సినిమా చూసిన తర్వాత సత్కార కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. యువత తమ కోసం తాము జీవించడం కాకుండా ఇతరుల సేవ కోసం జీవించేలా ఈ కార్యక్రమం స్ఫూర్తిని అందిస్తుంది.

### స్వామి వివేకానందుని తాత్వికతకు గౌరవం

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జీవితంలోని ఒక చిన్ననాటి సంఘటన ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందించారు. స్వామి వివేకానందుని తత్వంతో బాగా ప్రభావితమై.. దానిని అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తూ.. తన చిన్న ప్రపంచంలో మార్పు తీసుకురావడానికి కృషి చేసే నరు అనే యువకుని కథ ఇది. ఈ కార్యక్రమం ద్వారా నిస్వార్థం, సేవాభావం గొప్పతనం గురించిన అద్భుతమైన సందేశం నేటి తరానికి ప్రభావవంతంగా చేరుతుంది.

### దేశవ్యాప్త ప్రభావం

"ఈ ఉద్యమం చాలా శక్తిమంతమైన సందేశాన్ని కలిగి ఉంది. ప్రతి పనికీ, ప్రతి వ్యక్తికీ గౌరవం, విలువనివ్వాలనే సందేశంతో లక్షలాది యువతకు ఇది స్ఫూర్తినిస్తుంది. నిస్వార్థం, సహానుభూతి, దేశం పట్ల కర్తవ్యం వంటి అద్భుతమైన విలువల విశిష్టతను సూచిస్తూ.. ఆ విలువల ప్రతిరూపమైన మన ప్రధానమంత్రి జీవితాన్ని గౌరవిస్తుంది" అని నిర్మాత మహావీర్ జైన్ అన్నారు. "సాటి మనుషుల ప్రయోజనం కోసం జీవించడం ద్వారా సమాజ శ్రేయస్సు కోసం పాటుపడేలా యువతను ప్రోత్సహిస్తూ వారిలో సేవా స్ఫూర్తిని రగిలించాలని మేం ఆశిస్తున్నాం" అని ఆయన తెలిపారు.

ఉత్తమ నాన్-ఫీచర్ ఫిల్మ్‌గా జాతీయ పురస్కారం గెలుచుకున్న "చలో జీతే హై" చిత్రం కుటుంబ విలువలను తెలియజేస్తూ ప్రేక్షకులను అలరిస్తూనే ఉంది. ఆనంద్ ఎల్. రాయ్, మహావీర్ జైన్ సమర్పణలో మంగేష్ హడవాలే దీనికి దర్శకత్వం వహించారు. 'ఇతరుల కోసం జీవించడం' అన్న చిత్ర సందేశం నేటికీ సందర్భోచితంగా ఉంది. ఈ చిత్రం ప్రత్యేక రీరిలీజ్ ప్రధానమంత్రి స్ఫూర్తిదాయక జీవితాన్నీ, వివేకానందుని తాత్వికతనీ గౌరవిస్తోంది.

ఈ కార్యక్రమంలో భాగంగా ఈ చిత్రాన్ని పాఠశాలల్లో ప్రదర్శిస్తూ.. ఈ చిత్ర సందేశాన్ని విద్యార్థులందరికీ అందించడంతో పాటు, వారు విలువలతో కూడిన జీవితాన్ని స్వీకరించేలా ప్రోత్సహిస్తారు.

# కర్ణాటకలో దొంగలు బీభత్సం.. సైనిక దుస్తుల్లో ముసుగులు ధరించి బ్యాంక్ దోపిడీ

బెంగళూర్ సెప్టెంబర్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );కర్ణాటక లో దొంగలు బీభత్సం సృష్టించారు. విజయపుర జిల్లా చడచన్ పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ లో పట్టపగలే దొంగల ముఠా దోపిడీకి పాల్పడింది సైనిక దుస్తుల్లో ముసుగులు ధరించిన ఐదు నుంచి ఆరుగురు వ్యక్తులు బ్యాంక్‌లోకి ప్రవేశించారు. దేశీయ పిస్టోళ్లు, పదునైన ఆయుధాలతో బ్యాంక్‌లోకి ప్రవేశించిన ముఠా.. బ్యాంకు మేనేజర్, క్యాషియర్, ఇతర సిబ్బందిని ఓ చోట బంధించింది. అనంతరం బంగారు ఆభరణాలు, కొంత మొత్తంలో నగదు దోచుకుని అక్కడి నుంచి ఉడాయించారు. అయితే ఎంత మొత్తంలో దోపిడీకి గురైందన్నది ఇంకా తెలియరాలేదు.

# ఉపాధ్యాయులకు ఏఐ వినియోగంపై శిక్షణ

ఖమ్మం, సెప్టెంబర్ 18:సెప్టెంబర్ 18 : గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో పాఠశాలల్లో విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీ (ఏఐ) పరిజ్ఞానంతో విద్యాబోధన చేస్తున్నట్లు డీడీ టీ డబ్ల్యూ ఎస్ విజయలక్ష్మి, ఏసీఎంఓ ఎల్.రాములు తెలిపారు. ఏఐ తో విద్యా భోధనలో గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని గురువారం వారు ప్రారంభించి మాట్లాడారు. విద్యా బోధనలో గిరిజన సంక్షేమ శాఖ నూతన ఒరవడిని తీసుకువస్తుందన్నారు. సులువైన బోధనకు ఏఐ వినియోగం ఆవశ్యకతను వివరించారు.

ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయులు ఏఐ వినియోగంపై పట్టు సాధించి తరగతి గదిలో అమలు పరచాలన్నారు. ఖమ్మం జిల్లాలో ఏఐపై ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు ఇవ్వడం పూర్తయినట్లు వెల్లడించారు. ఉపాధ్యాయులకు రిసోర్స్ పర్సన్లు జే.గోపి, ఎస్.రమేశ్, బి.బాల శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు బి.ధర్మా, జి.నాగరాజు, టి.వెంకటరమణ, ఉపాధ్యాయులు ఎం.బావు సింగ్, బి.రాందాస్, బానుచందర్, రవి, సోమ్లా, రాములు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే బాలు నాయక్



నల్గొండ, సెప్టెంబర్ 18: ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. జనహిత కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని పోలియో నాయక్ తండాలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తండాలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను ఆయన పరిశీలించారు. తండాలో విద్యుత్, నీటి సమస్య ఉన్నట్లు ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని సూచించారు.

వారం రోజులు తండాలో నెలకొన్న సమస్యలన్నింటినీ పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట స్పెషల్ ఆఫీసర్ జోసఫ్, తాసీల్దార్ శ్రీధర్ బాబు, ఎంపీడీఓ లక్ష్మి, మాజీ ఎంపీపీలు గోవింద్ యాదవ్, బిక్కు నాయక్, మాజీ జడ్పీటీసీ లచ్చిరాం నాయక్, పంచాయతీ రాజ్ డీఈ.లింగారెడ్డి, కొర్ర రాంసింగ్ నాయక్, హరికృష్ణ, సాదిక్, బాధ్య నాయక్, మల్లారెడ్డి, మున్నయ్య యాదవ్, గిరి, ఏఈ రాజు, సతీశ్‌రెడ్డి, నారాయణ రెడ్డి, దామెర వెంకటయ్య ఉన్నారు.

# మరింత ఉదృతంగా ఆర్యవైశ్య కార్పోరేషన్ సేవలు...33 జిల్లాలకు ఇంచార్జీలు

## -జిల్లాలవారీ నియామకాలకు దరఖాస్తులు ఆహ్వానం
## -ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత

హైదరాబాద్ /యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 18: కార్పొరేషన్ ద్వారా మరింత ఉధృతంగా జిల్లాలలోని నిరుపేద ఆర్యవైశ్యులకు సేవలు అందించాలని ఉద్దేశంతో... రాష్ట్రంలోని 33 జిల్లాలకు ఇన్చార్జీలను నియమించాలన్న నిర్ణయం తీసుకున్నట్లు ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత తెలిపారు. కార్పొరేషన్ కు అందుబాటుతో పాటు, కాంగ్రెస్ కు విధేయులుగా ఉండి, ప్రభుత్వపరంగా ఆర్యవైశ్యులకు సేవలు అందించే అంకిత భావం గల వారి నుంచి నియామకాల కోసం హైదరాబాదులోని తమ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు ఈ మేరకు ఆమె వీడియో క్లిప్ ఒకటి ఆర్యవైశ్య సంఘం యాదగిరిగుట్ట వాట్సాప్ గ్రూప్ లో చక్కర్లు కొడుతోంది. అయితే ఇది కార్పొరేషన్ డైరెక్టర్లుగా భావించుకోరాదని... కేవలం నిరుపేద ఆర్యవైశ్యులకు అంకితభావంతో సేవ చేసే వారిగా మాత్రమే ( ఇన్చార్జీలుగా ) భావించాలని ఆమె కోరారు. ప్రతి జిల్లాలో నేరుగా తాను ఆర్యవైశ్యుల సమస్యలు తెలుసుకొని పరిష్కరించడం సాధ్యపడదని భావించి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు కల్వ సు జాత వివరించారు. కార్పొరేషన్ ఏర్పాటు అయిన తర్వాత ఆమె తొలి చైర్ పర్సన్ గా నియమితులయ్యారు. ప్రభుత్వం తొలి బడ్జెట్లో కార్పొరేషన్ కు 25 కోట్ల రూపాయలు కేటాయించిన విషయం విదితమే. నేరుగా బడ్జెట్ నిధులతో పాటు ...కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వివిధ సంక్షేమ పథకాల కార్యక్రమాలు కూడా అమలు జేయాల్సి ఉంటుంది. ఆర్యవైశ్యులు అగ్రవర్ణ జాబితాలో ఉన్నారు. పేరుకే అగ్రవర్ణం. దాదాపు 90 శాతం మంది ఆర్యవైశ్యులు పేద, మధ్యతరగతి కి చెందినవారు మాత్రమే ఉన్నారు. ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ద్వారా ఆర్యవైశ్యులకు సంపూర్ణ న్యాయం జరుగుతుందని ఆనాడు భావించారు. తమకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఉండాలని ఆనాడు రాష్ట్రవ్యాప్తంగా ఆర్యవైశ్య సంఘాల నుండి ్తలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే. దీంతో తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. 34 కార్పొరేషన్ల చైర్పర్సన్ లను నియమించిన సందర్భంగా ఆర్యవైశ్య కార్పొరేషన్ కు తొలి చైర్పర్సన్ గా కాల్వ సుజాత నియమితులైన విషయం తెలిసిందే .

# సూర్యుడి చుట్టూ తిరిగే ఓ బుల్లి చంద్రుడిని గుర్తించిన శాస్త్రవేత్తలు

న్యూ డిల్లీ సెప్టెంబర్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );సాధారణంగా చంద్రుడు భూమి చుట్టూ తిరుగుతాడు. కానీ సూర్యుడి చుట్టూ తిరిగే ఓ బుల్లి చంద్రుడిని శాస్త్రవేత్తలు ఇటీవల గుర్తించారు. ఈ చిన్ని చందమామ సూర్యుడి చుట్టూ తిరుగుతున్నా భూమికి దగ్గరగా ఉందని తెలిపారు. నిజానికి ఆ చందమామ ఒక గ్రహశకలం. దానికి '2025 పీఎన్7' అని పేరు పెట్టారు. భూమి మాదిరిగానే ఈ అంతరిక్ష శిలకు కూడా సూర్యుడిని చుట్టి రావడానికి ఒక ఏడాది సమయం పడుతోందని సైంటిస్టులు చెప్పారు. ఇలాంటి అంతరిక్ష శిలలను క్వాసీ మూన్స్‌గా పిలుస్తారు. అరుదుగా భూమి చుట్టూ తిరిగే తాత్కాలిక మినీ మూన్‌లకు ఇవి భిన్నంగా ఉంటాయి. '2024 పీటీ5' అనే మినీ మూన్ ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. '2024 పీటీ5' గత ఏడాది రెండు నెలలపాటు మాత్రమే భూమి చుట్టూ తిరిగింది. గతంలో చందమామ నుంచి విడిపోయిన ఒక తునకగా దాన్ని భావిస్తున్నారు. భూమికి సమీపంలో క్వాసీ చందమామలు అనేకం ఉన్నాయని శాస్త్రవేత్తలు తెలిపారు.'2025 పీఎన్7'ను గత నెల 29న హవాయ్‌లోని పాన్-స్టార్స్ అబ్జర్వేటరీ గుర్తించింది. ఇది భూమి సమీప కక్ష్యలో దశాబ్దాలుగా తిరుగుతోందని పాత డేటాను పరిశీలించినప్పుడు వెల్లడైంది. ఇది చిన్నగా, మసకమసకగా ఉండటంవల్ల ఇన్నేళ్లపాటు ఖగోళ శాస్త్రవేత్తల కంటపడి ఉండపోవచ్చని భావిస్తున్నారు. భూమికి దగ్గరగా వచ్చినప్పుడు దానికి, భూమికి మధ్య దూరం 3 లక్షల కిలోమీటర్లు ఉంటుందని, అది మరో 60 ఏళ్లపాటు పుడమికి సమీపంలో ఉంటుందని పరిశోధకులు తెలిపారు.

# ప్రవేశ ప్రాంతాలు, పంపిణీ వ్యవస్థ నుంచి దేశంలోని స్థానిక మాదకద్రవ్యాల అమ్మకాల వరకు సూత్రదారులకు దెబ్బ మీద దెబ్బ: శ్రీ అమిత్ షా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18:కేంద్ర హోం, సహకార మంత్రి శ్రీ అమిత్ షా ఈ రోజు ఢిల్లీలో జరిగిన రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల మాదకద్రవ్యాల వ్యతిరేక టాస్క్ ఫోర్స్ (ఏఎన్‌టీఎఫ్) అధిపతుల రెండో జాతీయ సమావేశం ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల నియంత్రణ సంస్థ (ఎన్‌సీబీ) వార్షిక నివేదిక-2024ను విడుదల చేసిన ఆయన.. ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్న మాదకద్రవ్య నిర్మూలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సెప్టెంబర్ 16, 17 తేదీల్లో జరుగుతోన్న ఈ సమావేశంలో 36 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన ఏఎన్‌టీఎఫ్ అధిపతులు, ఇతర ప్రభుత్వ విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోం కార్యదర్శి, ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్, ఎన్‌సీబీ డైరెక్టర్ జనరల్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీ అమిత్ షా మాట్లాడుతూ.. ఎన్‌సీబీ, హోం మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఏ), కేంద్ర ప్రభుత్వంలోని అన్ని విభాగాలు, రాష్ట్ర ప్రభుత్వాలు, ఏఎన్‌టీఎఫ్ బృందాలు యాజమాన్య బాధ్యతతో ముందుకు సాగినప్పుడే మాదకద్రవ్య రహిత భారత్ ను సాధించాలన్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ సంకల్పాన్ని చేరుకోవడం సాధ్యమవుతుందన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన గొప్ప భారత్ తయారవ్వాలని ప్రధాని భావిస్తున్నారని.. ఈ దార్శనికతను సాకారం చేసుకోవటానికి యువతను మాదకద్రవ్యాల నుంచి రక్షించడం అనేది చాలా కీలకమని పేర్కొన్నారు. ఏ దేశానికైనా పునాది యువత అన్న ఆయన.. భవిష్యత్ తరాలు ఖాళీగా వ్యర్థమైపోతే దేశం పురోగతి గమనాన్ని కోల్పోతుందని అన్నారు.

మాదకద్రవ్యాల విషయంలో చిన్నపాటి ముఠాలతో పాటు పెద్ద ముఠాలపై మోదీ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని కేంద్ర హోంమంత్రి శ్రీ అమిత్ షా అన్నారు. మాదకద్రవ్యాల వ్యతిరేక పోరాటంలో భాగంగా చేపడుతోన్న కార్యక్రమాలు, వాటి అమలును మరింత కఠినతరం చేయాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. దేశంలో మాదకద్రవ్యాల ప్రవేశం, పంపిణీ, స్థానిక విక్రయం, సూత్రధారులే లక్ష్యంగా కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ పోరాటం ఇకపై చిన్న తరహా మాదకద్రవ్యాల ముఠాలను పట్టుకోవటానికి మాత్రమే పరిమితం కాదని.. దేశంలోకి చొరబడే వాళ్లు కొందరు, అక్కడి నుంచి రాష్ట్రాలకు పంపిణీ చేసేవాళ్లు, రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల్లో మాదకద్రవ్యాలను విక్రయించే వాళ్లు... ఇలా మూడు స్థాయిల్లో ముఠాలు పనిచేస్తున్నాయన్నారు. ఈ మూడు స్థాయిల్లో మాదకద్రవ్యాలపై పనిచేసేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయి పోలీసులతో కూడిన ఉన్నత స్థాయి వ్యూహాన్ని అభివృద్ధి చేయాలని ఆయన ప్రతి రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ ముఠాలను అరికట్టేందుకు డార్క్‌నెట్ విశ్లేషణ, క్రిప్టోకరెన్సీ ట్రాకింగ్, కమ్యూనికేషన్ నమూనాల విశ్లేషణ, రవాణా, ఆర్థిక ప్రవాహ విశ్లేషణ, మెటాడేటా విశ్లేషణ, మెషిన్ లెర్నింగ్ నమూనాల వంటి సాంకేతికతలను ఉపయోగించాల్సిన అవసరం ఉందన్నారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా సాగుతోన్న కార్యక్రమంలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరూ ఈ పోరాటాన్ని సొంతదిగా భావిస్తేనే ఇది సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సంవత్సరంలో 12 రోజులను ఈ పోరాటానికి అంకితం చేయాలని భాగస్వాములను కోరిన ఆయన.. ఇటువంటి సంకల్పం లేకుండా, ముందుకెళ్లడం సాధ్యం కాదన్నారు.

మాదకద్రవ్య రహిత భారత్ కార్యక్రమం దేశవ్యాప్తంగా 372 జిల్లాల్లో ప్రస్తుతం చురుగ్గా కొనసాగుతోందని.. 10 కోట్ల మంది ప్రజలు, 3 లక్షల విద్యా సంస్థలు ఇందులో పాల్గొంటున్నాయని హోం మంత్రి తెలిపారు. ఇది సరిపోదనీ, ఈ కార్యక్రమం ప్రతి జిల్లా, విద్యా సంస్థకు చేరుకోవాల్సి ఉందన్నారు. కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రాలు ఉపయోగించుకునేందుకు వీలున్న డ్రగ్ నెట్‌వర్క్ చార్ట్‌ను ఎన్‌సీబీ యూనిట్లు తయారు చేశాయని ఆయన వెల్లడించారు. డార్క్‌నెట్, క్రిప్టోకరెన్సీలకు సంబంధించిన శిక్షణ కార్యక్రమాలను వేగిరం చేసేందుకు మానస్ (మాదక్ పదార్థ్ నిషేధ్ ఆసూచ్నా కేంద్రం) హెల్ప్‌లైన్ వినియోగాన్ని పెంచేందుకు కృషి జరుగుతోంది. దేశవ్యాప్తంగా విశ్వవిద్యాలయాలు, సంస్థలలో మాదకద్రవ్య రహిత క్యాంపస్ మిషన్ కార్యక్రమం కొనసాగుతోంది. మాదకద్రవ్యాల అక్రమ రవాణా నిరోధక (పీఐటీఎన్‌డీపీఎస్) చట్టం కింద జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) 18 కేసులను నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు (360 డిగ్రీ) చేస్తోందని తెలిపారు. దీనితో పాటు రాష్ట్రాల నుంచి వచ్చిన 35కి పైగా కేసులను కూడా అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభం అయిందన్నారు. శిక్షణ కార్యక్రమాల ద్వారా వేలాది మందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.

మాదకద్రవ్య రహిత భారత్ కార్యక్రమంలో ఏఎన్‌టీఎఫ్, జాతీయ మాదకద్రవ్యాల కోఆర్డినేషన్ పోర్టల్(నేషనల్ నార్కోటిక్స్ కోఆర్డినేషన్ పోర్టల్- ఎన్‌సీఓఆర్‌డీ) నిర్ణయాత్మక పాత్ర పోషిస్తుందన్న అమిత్ షా.. దాని విజయం జిల్లా స్థాయిలోని పోలీసులు, విద్యాశాఖ అధికారుల అవగాహనపై ఆధారపడి ఉంటుందన్నారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన ఈ కార్యక్రమంలో మత పెద్దలు, యువజన సంస్థలను భాగస్వామ్యం చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా స్థాయి ఎన్‌సీఓఆర్‌డీ సమావేశాల సంఖ్య పెరిగినప్పటికీ.. ఇప్పటికీ దేశవ్యాప్తంగా 272 జిల్లాలు ఒక్క ఎన్‌సీఓఆర్‌డీ సమావేశాన్ని కూడా నిర్వహించలేదని తెలిపారు. ఈ సమావేశాలను నిర్వహించేలా జిల్లా కలెక్టర్లను ప్రోత్సహించాలని, దీని కోసం ప్రధాన కార్యదర్శులతో సమన్వయం చేసుకోవాలని ఏఎన్‌టీఎఫ్ అధిపతులను కోరారు.

పరారీలో ఉన్న వాళ్లను బహిష్కరించడం, అప్పగించటం అనే అంశాల ప్రాముఖ్యతను కేంద్ర హోం, సహకార మంత్రి వివరించారు. విదేశాల నుంచి మాదకద్రవ్య వ్యాపారాలను నిర్వహిస్తున్న వారిని భారత చట్టాల పరిధిలోకి తీసుకురావాల్సిన అవసరం ఆసన్నమైందన్న ఆయన.. ఈ విషయంలో మెచ్చుకోదగిన పని చేసిన కేంద్ర విచారణ సంస్థను (సీబీఐ) ప్రశంసించారు. మాదకద్రవ్యాలపై మాత్రమే కాకుండా ఉగ్రవాదం, ముఠా సంబంధిత నేరాలకు కూడా ప్రభావవంతమైన, బలమైన అప్పగింత వ్యవస్థను ఏర్పాటు చేయడానికి సీబీఐ డైరెక్టర్‌తో సమన్వయం చేసుకోవాలని ఏఎన్‌టీఎఫ్ అధిపతులను కోరారు. అప్పగింత ఎంత ముఖ్యమైనదో బహిష్కరణ విషయంలో కూడా ఆచరణాత్మక విధానం కూడా అంతే ముఖ్యమని చెప్పారు. నేరస్థులను బహిష్కరించడానికి ఒక యంత్రాంగం ఉండేలా చూసుకునేందుకు బహిష్కరణ ప్రక్రియలో ఉదారవాద విధానాన్ని అవలంబించాలన్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాలో ఉన్న విదేశీ నేరస్థులను, తప్పించుకుపోయిన నేరగాళ్లను తిరిగి తీసుకొచ్చే విషయంలో ఎన్‌సీబీ, సీబీఐ, రాష్ట్ర పోలీసులతో కూడిన ఉమ్మడి యంత్రాంగం పనిచేయాల్సి ఉంటుందన్నారు.

రాబోయే రోజుల్లో కృత్రిమ మాదకద్రవ్యాలు, చీకటి ప్రయోగశాలల ధోరణి పెరిగే అవకాశం ఉందని హోంమంత్రి హెచ్చరించారు. ప్రతి రాష్ట్రానికి చెందిన ఏఎన్‌టీఎఫ్ అధిపతులు అప్రమత్తంగా ఉండాలని.. అటువంటి ప్రయోగశాలలు, కృత్రిమ మాదకద్రవ్యాలను గుర్తించి నాశనం చేయాలని ఆయన కోరారు. గత సంవత్సరంలో ఈ విషయంలో గణనీయమైన పురోగతిని సాధించినట్లు చెబుతూ? అటువంటి చీకటి ప్రయోగశాలలు, మాదకద్రవ్యాల తయారీని పూర్తిగా నిరోధించాల్సి ఉందన్నారు. మాదకద్రవ్యాల లభ్యం కాని పరిస్థితి ఉంటే వాటిని వాడే వాళ్లు వైద్య సహాయం కోసం ముందుకు వస్తారని ఆయన అన్నారు.

దేశవ్యాప్తంగా 11 ప్రాంతాల్లో సుమారు రూ. 4,800 కోట్ల విలువైన సుమారు 1,37,917 కిలోల మాదకద్రవ్యాలను ధ్వంసం చేసినట్లు శ్రీ అమిత్ షా తెలియజేశారు. పోలీసుల అదుపులో ఉన్న మాదకద్రవ్యాలు కూడా ముప్పును కలిగిస్తాయన్న ఆయన.. ప్రతి రాష్ట్రంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి స్వాధీనంలో ఉన్న మాదకద్రవ్యాలను నాశనం చేసేందుకు ఒక శాస్త్రీయ విధానాన్ని తయారు చేసుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల సమస్యను పరిష్కరించేందుకు ఉన్నత స్థాయి నుంచి క్షేత్రస్థాయి, క్షేత్రస్థాయి నుంచి ఉన్నతస్థాయి అనే ద్విముఖ వ్యూహం అవసరమని కేంద్ర హోం మంత్రి చెప్పారు. గణాంకాలను తయారుచేయటం కాదు... అటువంటి గణాంకాలు అవసరం లేని భారత్‌ను నిర్మించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఉన్నత స్థాయి నుంచి క్షేత్రస్థాయి-క్షేత్రస్థాయి నుంచి ఉన్నత స్థాయి అనే విధానాన్ని అవలంబించడం ద్వారా మాత్రమే ఇది సాధ్యమవుతుందని ఆయన అన్నారు

వ్యవస్థల ఉమ్మడి నిర్మాణం, కార్యాచరణలో ఏకరూపత చాలా ముఖ్యమైన అంశమని శ్రీ అమిత్ షా అన్నారు. ఉత్తమ పద్ధతుల మార్పిడి, వాటిని అమలు చేయటం ద్వారా మాత్రమే స్థానిక పరిస్థితులకు అనుగుణంగా జాతీయ స్థాయి ఎన్ఓపీలో భాగంగా రాష్ట్రలకు ప్రత్యేకించిన ప్రామాణిక కార్యనిర్వహణ విధానాలను (ఎస్ఓపీ) తయారు చేయవచ్చని పేర్కొన్నారు. ఇటువంటి యంత్రాంగాన్ని తయారు చేయనట్లయితే ఈ పోరాటంలో మనం చాలా వెనుకబడిపోతామని ఆయన హెచ్చరించారు. కనీసం ప్రతి ఒక్క ప్రధాన మాదకద్రవ్యాల కేసులోనైనా మొత్తం నెట్‌వర్క్‌ను గుర్తించడానికి జాతీయ నిఘా గ్రిడ్‌ను (నేషనల్ ఇంటెలిజెన్స్ గ్రిడ్-న్యాట్(గ్రిడ్) ఉపయోగించేందుకు ప్రయత్నించాలని అమిత్ షా సూచించారు. ఇది కేసును బలోపేతం చేయడమే కాకుండా మొత్తం నెట్‌వర్క్‌ను విజయవంతంగా విచ్ఛిన్నం చేయడానికి కూడా వీలు కల్పిస్తుందన్నారు. మాదకద్రవ్యాలపై జరిగే పోరాటంలో రాష్ట్రాలకు సహాయం అందించేందుకు మోదీ ప్రభుత్వం ఎటువంటి అవకాశాన్ని విడిచిపెట్టటం లేదని హోంమంత్రి స్పష్టం చేశారు. దర్యాప్తు చేపట్టిన తీరు, కేసును గుర్తించేందుకు జిల్లా పోలీసులు చేసిన కృషితో కూడిన మాదకద్రవ్యాల నిరోధక చర్యల చెక్‌లిస్ట్‌ను సిద్ధం చేయాలని ఆయన ఏఎన్‌టీఎఫ్ అధిపతులను కోరారు. ప్రతి మూడు నెలలకోసారి ఈ చెక్‌లిస్ట్‌ను సమీక్షించడం ద్వారా మాదకద్రవ్యాలకు సంబంధించిన పోరాటం క్షేత్ర స్థాయికి చేరుతుందని ఆయన అన్నారు.

ఆర్థిక లావాదేవీల ఆనుపానుల్నీ, హవాలా లింకులను పసిగట్టేందుకూ, క్రిప్టో లావాదేవీలను పర్యవేక్షించడానికి, సైబర్ తనిఖీలను నిర్వహించేందుకు... ప్రతి రాష్ట్రం ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకోవాలని కేంద్ర హోం, సహకార మంత్రి సూచించారు. అప్పుడే మనం ఈ పోరాటంలో నిర్ణయాత్మకంగా పోరాడగలమని అన్నారు. ప్రతి రాష్ట్రంలో మాదకద్రవ్యాలపై పనిచేసే ఫోరెన్సిక్ పరీక్ష కేంద్రం కూడా ఉండాలని.. తద్వారా నేరస్థులు సులభంగా బెయిల్ పొందలేరని ఆయన అన్నారు. అర్హత ఉన్న అన్ని కేసులలో పీఐటీఎన్‌డీపీఎస్‌ను అమలు చేసేందుకు ఏ విధమైన సంకోచం ఉండకూడదని, ఎన్‌సీబీ ఆన్‌లైన్ పోర్టల్‌లో పొందుపరిచిన కేసులను అధ్యయనం చేయడం ద్వారా ప్రతి రాష్ట్రంలో దర్యాప్తు వ్యవస్థను బలోపేతం చేయాలని ఆయన అన్నారు.

రాష్ట్ర స్థాయి ఎన్‌సీఓఆర్‌డీ సమావేశాల నివేదికలను పోర్టల్‌లో సరిదిద్దాల్సిన అవసరం ఉందని కేంద్ర హోం మంత్రి అన్నారు. మానస్ హెల్ప్‌లైన్ నంబర్ అయిన 1933ని ఎక్కువగా ఉపయోగించుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల వ్యవస్థను విచ్ఛిన్నం చేసేందుకు కఠిన విధానాన్ని అవలంబించటం, డిమాండు తగ్గింపు కోసం వ్యూహాత్మక విధానాన్ని పాటించటం, హానిని తగ్గించే విషయంలో మానవీయంగా వ్యవహరించడం అనే త్రిముఖయ వ్యూహానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని అమిత్‌షా సూచించారు.

2004 నుంచి 2013 వరకు స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాలు 2.6 మిలియన్ కిలోలని, వీటి విలువ రూ. 40,000 కోట్లు అని కేంద్ర హోం మంత్రి తెలియజేశారు. 2014 నుంచి 2025 వరకు ఇది రూ. 1.65 లక్షల కోట్ల విలువైన 1 కోటి కిలోలకు పెరిగిందని తెలిపారు. సమన్వయంతో కృషి చేసినప్పుడు విజయం సాధిస్తామని ఆయన అన్నారు. వ్యూహాత్మక విధానంతో మన కార్యక్రమాలను వేగవంతం చేయాలన్న ఆయన.. అప్పుడే మనం మాదకద్రవ్య రహిత భారత్ దార్శనికతను సాకారం చేసుకునే స్థాయికి చేరుకోగలమని ఉద్ఘాటించారు.

2004 -2014 మధ్య రూ. 3.63 లక్షల కోట్ల విలువైన మాదకద్రవ్యాలను ధ్వంసం చేశామన్న అమిత్ షా.. 2014, 2025 మధ్య రూ. 35.21 లక్షల కోట్ల విలువైన మాదకద్రవ్యాలను ధ్వంసం చేసినట్లు తెలిపారు. 2004, 2014 మధ్య వాన్తవానికి నాశనం చేసిన మాదకద్రవ్యాల విలువ రూ. 8,150 కోట్లు కాగా.. 2014 నుంచి 2025 వరకు ఇది రూ. 71,600 కోట్లకు పెరిగిందని అన్నారు. 2020లో మాదకద్రవ్యాల మొక్కల సాగుకు ఉపయోగించిన 10,700 ఎకరాల పంట భూముల్ని నాశనం చేసినట్లు తెలిపిన ఆయన.. ఇది 2021లో 11,000 ఎకరాలు, 2022లో 13,000 ఎకరాలు, 2023లో 31,761 ఎకరాలకు చేరుకుందన్నారు. గంజాయి సాగు కోసం ఉపయోగించిన భూమిని నాశనం చేయటం కూడా 21,000 ఎకరాల నుంచి 34,000 ఎకరాలకు పెరిగింది. 2004 నుంచి 2014 వరకు 1.73 లక్షల మందిని అరెస్టు చేయగా.. 2014, 2025 మధ్య 7.61 లక్షల మందిని అరెస్టు చేసినట్లు శ్రీ అమిత్ షా వెల్లడించారు. సమస్య స్థాయితో పోల్చితే ఈ విజయం ఇప్పటికీ చిన్నదేనని.. విజయం సాధించాలంటే చేసే కృషిని అనేక రెట్లు పెంచాలని ఆయన అన్నారు.

# మెంటల్లీ డిసేబుల్ పిల్లలకు సౌకర్యాలు ఇంకా మెరుగవ్వాలి

## -మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్

హైదరాబాద్ సెప్టెంబర్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );మెంటల్లీ డిసేబుల్ పిల్లలకు సౌకర్యాలు ఇంకా మెరుగవ్వాలని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ప్రధాని మోదీ గారి జన్మదిన సందర్భంగా బోయిన పల్లి లో వృద్ధులకు, దివ్యాంగులకు వీల్ చైర్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందేర్భంగా ఆతన మాట్లాడుతూ ఈ సమస్యలు ఎందుకు వస్తున్నాయి రీసెర్చ్ పెరగాలి. ఈ కుటుంబాలు చాలా బాధల్లో ఉంటారు. వారికి నేను ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. వారి సమస్యలు తీర్చడానికి అన్నివిధాలుగా కృషి చేస్తా. దివ్యాంగులు సమాజంలో గౌరవప్రదంగా బ్రతకడానికి కేంద్రం ప్రభుత్వం, నరేంద్ర మోదీ గారు సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నారు. జీనోం యుగంలో ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం కనుగొనబడాలి. మెంటల్లి డిజేబుల్డ్ కాకుండా చూసుకోవాలి. ఎర్లీ డిటెక్షన్ వల్ల సమస్యను పరిష్కరించవచ్చునన్నారు..మోదీ ప్రధానమంత్రి గా 12వ సంవత్సరం లోకి అడుగు పెట్టారు. 75 సంవత్సరాల వయసులో కూడా నిరంతరం పనిచేస్తున్నారు. 25 ఏళ్ల యువకుని వలె ఆలోచన చేస్తారు. జ్వరం వచ్చింది, మోకాళ్ళ నొప్పులు వచ్చాయి అని ఒక్క రోజు కూడా పడుకోకుండా 365 రోజులు పనిచేస్తున్నారు. మోదీ గారి హయాంలో జన్ ధన్ అకౌంట్స్ ఓపెన్ చేశారు. పళ్ళు అమ్ముకొనే వారు కూడా డిజిటల్ పే మెంట్ చేస్తున్నారు. బిచ్చగాళ్ళ దగ్గర కూడా స్కానర్ కోడ్స్ పెట్టుకుంటున్నారు. మోదీ గారికి జన్మదిన పురస్కరించుకొని జరుగుతున్న ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాను. ఇలాగే అనేకమంది ముందుకు వచ్చి సేవను అందించాలని కోరుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మేజర్ రాజ్ కుమార్, ఆఉఓ సంజయ్ సింగ్, కొల్లి నాగేశ్వరరావు, భానుక నర్మదా మల్లికార్జున, దీపిక, శేఖర్ యాదవ్, మాణిక్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, పిట్ల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఈ నెల 21న వేయిస్తంభాల దేవాలయంలో బతుకమ్మ పండుగ : ఎమ్మెల్యే నాయిని

వరంగల్, సెప్టెంబర్ 18: చారిత్రక రుద్రేశ్వరస్వామి వేయిస్తంభాల దేవాలయంలో ఈనెల 21వ తేదీన బతుకమ్మ పండుగ ప్రారంభమవుతుం దని, 22 నుంచి అక్టోబర్ 2 వరకు రుద్రేశ్వరీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన ఉత్సవ సమితి అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస రావు, ఆలయ ఈవో డి.అనిల్‌కుమార్, ఆలయ ప్రధానార్చ కుడు గంగు ఉపేంద్రశర్మ, ఉత్సవ సమితి కార్యదర్శి కోన శ్రీకర్, టిరెడ్డి రవీందర్‌రెడ్డి, సమితి సభ్యులు పులి రజినీకాంత్, రావుల ధనుంజయతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేయిస్తంభాల దేవాలయ ప్రాంగణంలో విద్యుత్ అలంకరణ, పారిశుద్ధ్య ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసాదవితరణలు, అన్నదాన కార్యమాలు నిర్వహిస్తున్నట్లు, 9 రోజులపాటు ప్రజలక్షేమం కోసం, ఆయురారోగ్యాలతో ఉండాలని లోకకళ్యాణార్ధం ప్రతిరోజు చండీహోమం కార్యక్రమాలు వేదపండితుల ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక మంటపం ఏర్పాటు చేసి రుద్రేశ్వరీదేవి ఉత్సవ విగ్రహం ప్రతిష్టించి ప్రతిరోజు అమ్మవారికి అలంకారాలు ఏర్పాటు చేశామని, రాజకీయాలకతీతంగా ఈ ఉత్సవం నిర్వహిస్తున్నామని, భక్తులు అమ్మవారిని దర్శించుకొని తరలించాలని ఎమ్మెల్యే చెప్పారు.

ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ మాట్లాడుతూ దేవీనవరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు, సీఎంఆర్ షాపింగ్‌మాల్ ఆధ్వర్యంలో ప్రతిని త్యం అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. దేవాదాయ-ధర్మాదాయ శాఖపక్షాన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మంచినీటి సౌకర్యం, భక్తులు ఆడే బతుకమ్మ పండుగకు పారిశుద్ధ్యం ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ ఈవో అనిల్‌కుమార్ తెలిపారు.

# నారీమణుల నేరమయ జీవితాలు

## - సెన్సార్ షిప్ క్రిందికి ఛానల్స్ ప్రసారం అయ్యేదారావాహికలు
## - శిక్ష లను కఠినతరం చెస్తేకొంత వరకూనియంత్రించవచ్చు



హైదరాబాద్ సెప్టెంబర్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );నేరాలకు ఉపక్రమిస్తున్న నారీమణులు నేడు సర్వత్రా సర్వ సామాన్యనీ భర్తలను కడ తెర్చడం, సుఫరీలు, వివాహేతరసంభంధాలే కారణం.గతం లో మగవాళ్ళు మాత్రమే వివాహేతం సంభంధాలు పెట్టుకోవడం మనం చూసాం కానీ నేడు మహిళలకు ప్రాకింది ఈ జాడ్యనీ. మేమెందు కుమిన్నకుండాలి,మాకూ కోరికలుంటాయి,అన్న చందాన,మీకేనా హక్కులుమా హక్కులు మావి,మాకూ నేరం చేయడం తెలుసు,తప్పించుకోవడం అంత కన్నా తెలుసు.కామ, క్రోధ,లోభ, మద మాత్సర్యాలకు లింగ భేదం తో పనిలేదు,అన్న చందానకొందరు మహిళలు పెట్రేగుతున్నారు.పబ్ లలో క్లబ్ లలో మహిళ లు,పాదాల పారాణి ఆరక ముందే భర్తలను అడ్డు తొలగించు కుంటున్న నేటి వనితలు.నేర ప్రవృతికి ప్రేరణ తెలుగు చానెల్స్ లో వచ్చే అనువాద తమిళ్, మలయాళధారావాహికలు అన్నది కుడా వారిపై ప్రభావం చూపే అవకాసం లేకపోలేదు..ప్రతీ దారావాహికలో మహిళల పాత్రలకు ప్రాధాన్యతడు,అందునా ఇరువురి నారీమణుల నడుమ నేరమయ దృశ్యదం తోపాత్రల సృష్టికరణ, తద్వారా సమాజం పై వీటి దుష్ప్రభావం ప్రాకుతోంది అన్నని స్పష్టమవుతుంది..నేటి గృహిణి లు చాలా మంది వివిధ ఛానల్స్ లో ప్రసారమయ్యే సీరియల్స్ కి బానిసలైనేర ప్రవృత్తికి వారి మనసులలో బీజం నాటుకుని,భర్తలపై, అడ్డు వచ్చే పిల్లల పై అఘాయిత్యఆచరణ కు శ్రీకారం చుట్టి,అమలు చేయడంలో కృతకృత్యులవుతున్నరన్నది కూడా వ్యక్తమవుతుంది. పోలీస్ లకుఅడ్డంగా దొరికి కటకటాల పాలవుతున్నారు అనడానికి ఈ మధ్య జరిగినసంఘటనలేఉదాహరణ.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటేవివిధ ఛానల్స్ ప్రసారం అయ్యేదారావాహికలనుకూడా సెన్సార్ షిప్ అనుమతి క్రింద కుతీసుకురావాలి,శిక్ష లను కఠినతరం చెస్తేకొంత వరకూనియంత్రించవచ్చునని పలువురు పేర్కొంటున్నారు.

# ఐటి రంగంలో భారత్ చాలా బలంగా ఉంది

## మహిళల భద్రతలో అగ్రస్థానంలో విశాఖ: చంద్రబాబు నాయుడు

అమరావతి సెప్టెంబర్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: మహిళల భద్రతలో విశాఖ అగ్రస్థానంలో ఉన్నట్లు ఇటీవల సర్వేలో తేలిందని ఏపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. వివిధ వ్యాపార ఆలోచనలతో యువత ముందుకొచ్చిందని అన్నారు. విశాఖపట్నంలో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ బిజినెస్ సమ్మిట్ లో సిఎం మాట్లాడారు. విశాఖలో అద్భుత వాతావరణం ఉందని, సముద్రం, అందమైన కొండలు ఉన్నాయని, అరకు కాఫీ కూడా చాలా ప్రసిద్ధి చెందిందని కొనియాడారు. 1991 లో పివి నరసింహారావు ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చారని, రెండో తరం సంస్కరణలను తాను తీసుకు వచ్చానని చెప్పారు.ఎపికి చెందిన ఆర్థిక మంత్రి దేశ పురోగతిలో తన వంతు పాత్ర పోషిస్తున్నారని అన్నారు. సరైన సమయంలో సరైన నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ అని ప్రధాని మోడీ 75 వ జన్మదిన శుభాకాంక్షలు చంద్రబాబు తెలియజేశారు. ప్రధాని మోడీ దేశానికి అతి పెద్ద ఆస్తి అని ప్రశంసించారు. గత నాయుకులు టెలికామ్ రంగంలో సంస్కరణలు చేపట్టలేదని, వాజ్ పేయి హయాంలో టెలికామ్ రంగంలో సంస్కరణలు మొదలయ్యాయని పేర్కొన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న కాంటెస్టెడ్ కార్పొరేటర్ డాక్టర్ బత్తుల ఓం ప్రకాష్ శిరీష

హైదరాబాద్ సెప్టెంబర్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );సమాజంలో నేడు అనాథలకు ఆర్తులకు నేనున్నా అనే భరోసా ఇచ్చేవారు అరుదు.ఇలాంటి తరుణంలో కాచిగూడ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసిన కాంటెస్ట్ కార్పొరేటర్ అయిన డాక్టర్ బత్తుల ఓం ప్రకాష్ శిరీష దంపతులు డయాలసిస్ తో బాధపడుతున్న ఒక సీనియర్ పాత్రికేయుడైన అవినాష్ విషయం తెలుసుకున్న వారు తమకు తోచిన సాయం సహకారాలు అందిస్తూ మేమున్నాము నీకు అన్న బరోసా కల్పించారు. పాత్రికేయులంటేనే పట్టించుకోని నేటి సమాజంలొ ఒక పేద పాత్రికేయుడిని గుర్తించి సహాయ సహకారాలు అందిస్తూ పాత్రి కుటుంబానికి ఆదుకోవడాన్ని పలువురు అందిస్తున్నారు. వీరిసహాయానికి వెలకట్టదని చెప్పవచ్చు వీరికి ఏమిచ్చినా ఋణం తీర్చుకోలేనిదని అవినాష్ కుటుంబం కంట తడి పెట్టింది. వృత్తిరిత్యా శిరీష డాక్టర్ అయి ఉండి ప్రతి ఒక్క సమస్యను వారి సమస్యగా భావించి చేరదీర్చడం ఆ భగవంతుడి ఆమెకు ఇచ్చిన వరం అని చెప్పవచ్చు.

# బసంత్ నగర్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం.. పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్

కరీంనగర్, సెప్టెంబర్ 18: పాలకుర్తి మండలం బసంత్ నగర్ వర్కర్స్ క్లబ్ లో మక్కాన్ సింగ్ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ గురువారం ప్రారంభించారు.

ఈ శిబిరంలో వివిధ గ్రామాలకు చెందిన సుమారు 200 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్, పాక్స్ చైర్మన్ బయ్యపు మనోహర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య, వైద్య సిబ్బంది, నాయకులు పర్సవేణి శ్రీనివాస్, పాత రవీందర్, పోతుల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# 6,000కు పైగా నక్షత్ర సమూహాల సమాచారంతో
# పాలపుంత ధూళి కణాల తెరను మ్యాప్ చేసిన శాస్త్రవేత్తలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18:మన పాలపుంతను కప్పి ఉంచుతూ కంటికి కనిపించని ధూళి తెరలను ఖగోళ శాస్త్రవేత్తలు మ్యాప్ చేశారు. నక్షత్ర కాంతిని ఎర్రగా చూపించే ఈ అంతరిక్ష ధూళి తెరను మ్యాప్ చేయడం వల్ల భవిష్యత్తులో కొత్త నక్షత్రాల పుట్టుకను తెలుసుకునేందుకు వీలుండొచ్చని భావిస్తున్నారు.

పాలపుంతలో నక్షత్రాల మధ్య పెద్ద మొత్తంలో ఉండే ధూళికణాలు, వాయువు.. నక్షత్ర కాంతిని అడ్డుకుంటాయి లేదా మసకబారేలా చేస్తాయి. దీన్ని 'నక్షత్ర కాంతి అంతర్ధానం' అని అంటారు. ఈ ధూళికణాల విస్తరణను అర్థం చేసుకోవటం ద్వారా నక్షత్రాల పుట్టుక, పాలపుంత నిర్మాణాన్నీ శాస్త్రవేత్తలు తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

భారత ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం కింద స్వయంప్రతిపత్తితో పనిచేసే ఆర్యభట్ట రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అబ్జర్వేషనల్ సైన్సెస్ (ఏఆర్ఐఈఎస్) శాస్త్రవేత్తలు, 6,000కు పైగా నక్షత్ర సమూహాల నుంచి సేకరించిన సమాచారం ద్వారా అంతరిక్ష ధూళికణాల విస్తరణను గుర్తించారు. ఈ నక్షత్ర సమూహాలు.. పాలపుంతకు దగ్గరలోనే దట్టంగా ఉంటాయి. దీనినే డిస్క్ అని పిలుస్తారు. ఈ ప్రాంతంలోనే కొత్త నక్షత్రాలు పుడుతున్నాయి. నక్షత్రాల ఆధారంగానే విశ్వంలోని ధూళినీ, వాయువునీ గుర్తించడం కూడా సులభం అవుతున్నది.

డాక్టర్ వై.సి.జోషి నేతృత్వంలో జరిగిన అధ్యయనంలో ధూళి కణాల విస్తరణ ఏకరూపకంగా లేదని తేలింది. సన్నని, అలల వంటి పొరగా ఏర్పడుతున్నాయి. ఇవి గెలాక్సీ కేంద్రంతో సరిపోలటం లేదు. పాలపుంత చుట్టూ చూస్తే ఈ ఎరుపురంగు ప్రాంతం పైకి, కిందకీ అలల మాదిరిగా కదులుతోంది. గెలాక్సీ రేఖాంశం 41డిగ్రీ ల వద్ద అత్యధిక ధూళికణాలు ఉండగా, అతి తక్కువగా 221డిగ్రీ ల వద్ద ఉన్నాయి. సూర్యుడు ఈ ధూళికణాల పొరపైన సుమారు 50 కాంతి సంవత్సరాల దూరంలో ఉన్నాడు.

గెలాక్సీ కేంద్రానికి దగ్గరగా ఉండే ప్రాంతాల్లో ధూళికణాల పొర మందంగా, మరికొన్ని చోట్ల పలుచగా ఉంది. ఈ అసమాన విస్తరణ మన గెలాక్సీ నిర్మాణం ఎంత ప్రభావవంతమైనదో, సంక్లిష్టమైనదో సూచిస్తుంది. గెలాక్సీ లోని ధూళికణాల నిర్మాణం గురించి ఖగోళ శాస్త్రవేత్తలకు ఈ పరిశోధన స్పష్టతనిచ్చింది. ఇది నక్షత్రాలు, గెలాక్సీల అధ్యయనానికి ఎంతో అవసరం. కొత్త నక్షత్రాలు ఏర్పడే ప్రాంతాల్లో ఎక్కువ ధూళికణాలు ఉన్నట్లు పరిశోధనలో తేలింది.

భవిష్యత్తు పరిశీలనల ఆవశ్యకతను ఈ అధ్యయనం స్పష్టం చేసింది. ముఖ్యంగా పాలపుంత నక్షత్ర మండలంలోని ధూళికణాల నిర్మాణాల త్రీడీ చిత్రాన్ని రూపొందించేందుకు దూర ప్రాంతాలపై పరిశోధనలు అవసరమని తేలింది. గాయ్యా అందించే తదుపరి డేటా, వెరా సి.రూబిన్ అబ్జర్వేటరీ లెగసీ సర్వే ఆఫ్ స్పేస్ అండ్ టైమ్ (ఎల్ఎస్ఎస్టీ) వంటి భవిష్యత్ మిషన్లు అందించే సమాచారం మరింత ముఖ్యం కానున్నది.

## ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయుల వేతన కోతలు వెనక్కి తీసుకోవాలి
### -ఎండీ.యాకూబ్ పాషా

ఖమ్మం, సెప్టెంబర్ 18: రాష్ట్రంలోని మైనారిటీ గురుకులాల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్లు (టీజీటీ), పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లు (పీజీటీ), అలాగే జూనియర్ లెక్చరర్ల (జేఎల్) వేతనాలను గతంలో మాదిరిగానే యథావిధిగా కొనసాగించాలని మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ.యాకూబ్ పాషా గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. గత రెండు నెలలుగా వేతనాలు చెల్లించకుండా రెండు నెలల తర్వాత తాజాగా వేతనాలు విడుదల చేసిన ప్రభుత్వం, అందులో భారీ కోతలు విధించడం సమంజసం కాదని అభిప్రాయపడ్డారు.

రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా పనిచేస్తూ, నిరంతరం శ్రమిస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయుల వేతనాల్లో కోతలు వారిని తీవ్ర మనోవేదనకు గురిచేస్తున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వం జూనియర్ లెక్చరర్లకు రూ.11,600, పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లకు రూ. 13,195, ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్లకు రూ. 10,460 చొప్పున కోతలు విధించినట్లు ఆయన తెలిపారు.

# విద్యార్థుల పూర్తి ఫీజు బకాయిలు రు.800 కోట్లు వెంటనే విడుదల చేయాలి
### -రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య డిమాండ్

హైదరాబాద్ సెప్టెంబరు 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); కళాశాలల బంద్ విరమణ సందర్భంగా ప్రభుత్వం చర్చలు జరిపి 8 వేల కోట్లు బకాయిలు ఉంటే, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యకు మాత్రం కేవలం 600 కోట్లు కేటాయించి చేతులు దులువుకునే ప్రయత్నం చేయడం సరికాదని 600 కోట్లు ఏమూలకు సరిపోతాయని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య ప్రశ్నించారు. బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో నిరుద్యోగ జెఏసి ఛైర్మన్ నీల వెంకటేష్, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వగిళ్ళ సతీష్ అధ్యక్షత జరిగిన మీడియా సమావేశంలో ఆర్. కృష్ణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఒక్కొక్క కాంట్రాక్టర్కు 6, 7 కోట్లు ఏక కాలంలో చెల్లిస్తూ, చదువుకునే 14 లక్షల మంది విద్యార్థులకు స్కాలర్షిప్లు, ఫీజుల రీయంబర్స్మెంట్ బకాయిలు 8 వేల కోట్లు ఇవ్వడానికి అవరోధం ఏమిటని ఆయన నిలదీశారు. అనేక ఇతర పథకాలకు ఉదారం బడ్జెట్ కేటాయిస్తూ రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దే ఈ పథకాలకు బడ్జెట్ కేటాయించకపోవడం దుర్మార్గమైన చర్యని విమర్శించారు. మూసి సుందరీకరణకు లక్షా 50 వేల కోట్లు, ఫోర్త్ సిటికి లక్ష కోట్లు కేటాయిస్తామని సిఎం రేవంత్రెడ్డి ప్రకటించారని, కాని విద్యార్థుల ఫీజులు చెల్లించడానికి డబ్బులు లేవనడం విద్యను నిర్లక్ష్యం చేయడమేనని విమర్శించారు. దీని వెనుక బిసి, ఎస్సీ, ఎస్టీ 1 విద్యార్థులు చదువుకోరాదనే కుట్ర, అసూయ, ద్వేషం, ఓర్వలేని తనం, దుర్బుంది దాగి ఉందని ఆరోపించారు. ఫీజుల బడ్జెట్ చెల్లించక పోతే రాష్ట్రంలో యుద్ధమే కొనసాగుతుందని, దసరా తరువాత విన్నూత వద్దతిలో ఆందోళనలు కొనసాగిస్తామని, బడ్జెట్ విడుదల చేసేంతవరకు ఉద్యమాలు ప్రతి రోజు కొనసాగుతాయని ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. విద్య రాజ్యాంగ బద్దమైన హక్కుని ఎస్సీ, ఎస్టీ, బిసి, పేద కులాల అభివృద్ధికి తోడ్పడుతుందని, ఈ పథకాన్ని ప్రభుత్వం నీరుగార్చుతున్నదని, ప్రభుత్వం ఒక ప్రక్క ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నామంటునే అనేక పథకాలకు లక్షల కోట్లు దొరికన చోటల్లా అప్పులు చేస్తూ, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యకు మాత్రం కేవలం 600 కోట్లు కేటాయించి చేతులు దులువుకునే ప్రయత్నం చేయడం సమంజనం కాదన్నారు. 22 నెలల క్రితం అధికారంలోకి వచ్చన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు 20 రూపాయలు కూడా విడుదల చేయలేదని, ఈ పథకం అమలుకు నాలుగు శాఖల ద్వారా బడ్జెట్లో 5 వేల కోట్లు కేటాయించి, ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా ల్యాప్స్ చేసిందని, కేంద్ర ప్రభుత్వం కూడా ఎస్సీ, ఎస్టీలకు ఈ పథకం కింద వేల కోట్లు కేటాయిస్తున్నదని, వీటిని ఎం చేస్తున్నారని ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు. ఈ సమావేశంలో మణికంఠ ,మోడీ రాందేవ్ , లింగయ్య, రవికుమార్ యాదవ్, నిఖిల్, నరేష్ గౌడ్, కౌశిక్, శివ, లీలావతి తదితరులు పాల్గొన్నారు

# ఖనిజాల విషయంలో స్వావలంబన, ఆవిష్కరణలపై జాతీయ స్థాయి సెమినార్‌ను హైదరాబాద్‌లో నిర్వహించిన గనుల మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18:జాతీయ కీలక ఖనిజాల మిషన్ (నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ – ఎన్‌సీఎంఎం) ఆధ్వర్యంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌పై హైదరాబాద్‌లో జరిగిన సెమినార్‌కు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జీ. కిషన్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఖనిజాల విషయంలో స్వావలంబనను ప్రోత్సహించడం, పెట్టుబడులను ఆకర్షించడం.. ఈ రంగంలో సాంకేతిక సామర్థ్యాలను పెంపొందించటంపై ప్రభుత్వానికి ఉన్న దార్శనికతను మంత్రి వివరించారు. ఖనిజాన్వేషణను వేగవంతం చేయడానికి, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు.. రక్షణ, ఎలక్ట్రానిక్స్, పునరుత్పాదక ఇంధన రంగాలకు అవసరమైన కీలక ఖనిజాలకు సంబంధించిన బలమైన వ్యవస్థను సృష్టించేందుకు తీసుకున్న చర్యలను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. ఖనిజ రంగంలో స్థిరమైన వృద్ధి ఉండేలా చూసుకునేందుకు ప్రభుత్వ– ప్రైవేట్ భాగస్వామ్యాలు, ప్రభుత్వం ఏకోన్ముఖంగా పనిచేయటం వంటి అంశాలకు ఉన్న ప్రాముఖ్యతను తెలియజేశారు.

ఈ సెమినార్‌లో భాగంగా జాతీయ కీలక ఖనిజాల మిషన్ కింద గుర్తింపు పొందిన సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈలు).. వాటికి అనుబంధంగా ఉన్న పరిశ్రమలు, విద్యా సంస్థలు, ఆర్అండ్‌డీ సంస్థల భాగస్వామ్యంతో కీలక ఖనిజాలకు సంబంధించిన పరిశోధన, అభివృద్ధిని బలోపేతం చేయడంపై సుదీర్ఘంగా చర్చించారు. ఏడు సీఓఈల (ఐఐటీ బాంబే, ఐఐటీ హైదరాబాద్, ఐఐటీ రూర్కీ, ఐఐటీ (ఐఎస్ఎం) ధన్‌బాద్, సీఎస్ఐఆర్–ఐఎంఎంటీ భువనేశ్వర్, సీఎస్ఐఆర్–ఎన్ఎంఎల్ జంషెడ్‌పూర్, ఎన్ఎఫ్‌టీడీసీ హైదరాబాద్) అధిపతులు ఆయా సంస్థల్లో కీలక ఖనిజాలకు (ముడి పదార్థాల) సంబంధించి కొనసాగుతోన్న పరిశోధన, ఆవిష్కరణలు, ఆచరణాత్మకత గురించి తెలియజేశారు. ప్రాధాన్యతలు, మద్దతు విధానాలు, పరిశోధన– అభివృద్ధికి సంబంధించిన విధివిధానాలను పరిశ్రమ ప్రతినిధులుపంచుకున్నారు.

ఈ సదస్సులో నాలుగు సాంకేతిక సమావేశాలు జరిగాయి. ఇవి కీలక ఖనిజాల సమర్థవంతమైన ప్రాసెసింగ్, శుద్ధికి సంబంధించిన స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానాలను అభివృద్ధి చేసేందుకు కావాల్సిన సంస్థాగత ఆర్అండ్‌డీ దార్శనికతపై దృష్టి సారించాయి. ఈ సమావేశాల్లో 'పాలన, తక్షణమే ఉపయోగించుకునే పద్ధతిలో సీఓఈలను సంస్థాగతీకరించడం.. పరిశ్రమ ప్రాధాన్యతలను గుర్తించడం, అర్అండ్‌డీ ప్రాజెక్టులలో భాగస్వామ్యాన్ని పెంచడం.. ఆర్అండ్‌డీ స్థాయి నుంచి టీఆర్ఎల్ 7/8 పైలట్ కేంద్రాలు, వాణిజ్యపరమైన విడుదల ముందు చేసే ప్రదర్శనల స్థాయి వరకు ఆవిష్కరణలను తీసుకెళ్లేందుకు భారీగా ఆచరణాత్మక ఆర్అండ్ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లటం.. భారతదేశ వ్యూహాత్మక రంగాల అవసరాలకు అనుగుణంగా సీఓఈల ఆర్అండ్‌డీ ఎజెండా ఉండేలా చూసుకోవటం' అనే అంశాలపై చర్చించారు.

ఈ చర్చలు ఏకోన్ముఖ ప్రభుత్వ విధానం, సీఓఈలు– వాటి భాగస్వాముల మధ్య సన్నిహిత సహకారం.. ఆవిష్కరణలను వేగవంతం చేసేందుకు, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు, కీలక ఖనిజాలలో దేశీయ సామర్థ్యాన్ని పెంపొందించడానికి పరిశ్రమల చురుకైన భాగస్వామ్యం అనే అంశాల ప్రాముఖ్యతను తెలియజేశాయి. ఎన్‌సీఎంఎం కింద భాగస్వామ్యాల ద్వారా పనిచేయటంపై ఈ సెమినార్‌లో చేపట్టిన చర్చలు బలమైన పునాది వేశాయి. కీలక ఖనిజాల పరిశోధన, ప్రాసెసింగ్, సాంకేతిక ఆవిష్కరణలలో భారతదేశాన్ని ప్రపంచ నాయకత్వ స్థానంలో ఉంచేందుకు ఇవి ఒక రోడ్‌మ్యాప్‌గా ఉపయోగపడనున్నాయి.

ఈ కార్యక్రమంలో మంత్రి జీ. కిషన్ రెడ్డి.. "కీలక ఖనిజాల ప్రాసెసింగ్‌లో భారత్‌ను కేంద్రంగా చేయటం" అనే సీఈఈడబ్ల్యూ నివేదికతో పాటు దేశీయ ప్రాసెసింగ్ సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉద్దేశించిన రోడ్‌మ్యాప్ బుక్‌లెట్‌ను విడుదల చేశారు. గనుల మంత్రిత్వ శాఖ ఆర్థిక సలహాదారు శ్రీ షకీల్ ఆలం, ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బీ.ఎస్. మూర్తి.. విద్యా సంస్థలు– పరిశ్రమ సహకారంపై పరిశీలనలను పంచుకున్నారు. పరిశోధన, సామర్థ్య నిర్మాణానికి కృషికి చేసిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లకు అవార్డులను ఇచ్చారు. రేపటి నుంచి మంత్రిత్వ శాఖ పరిధిలోని అన్ని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలలో (సీపీఎస్‌యూ) ఏకరీతి సంక్షేమ చట్రాన్ని అమలు చేస్తామని మంత్రి ప్రకటించారు. ఇందులో భాగంగా.. భద్రత, గౌరవం, సామాజిక భద్రత ఉండేలా చూసుకునేందుకు రూ. 1 కోటి బీమా పథకం కిందకు సాధారణ మైనింగ్ ఉద్యోగులందరూ వస్తారని తెలిపారు.

13 రాష్ట్రాలలో 19 కాంపోజిట్ లైసెన్స్ (సీఎల్), 4 అద్దె గనుల (ఎంఎల్) బ్లాక్‌లతో కూడిన 6వ విడత వేలాన్ని మంత్రి జీ. కిషన్ రెడ్డి ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్, తెలంగాణ, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌లలో విస్తరించి ఉన్న ఈ బ్లాకులు స్వచ్ఛ విద్యుత్, అధునాతన తయారీ, వ్యూహాత్మక రంగాలకు సంబంధించిన కీలక ఖనిజాలకు సంబంధించినవి. ఇందులో భూమిలో లభించే అరుదైన మూలకాలు (ఆర్ఈఈ), నియోబియం, టాంటాలమ్, సీసియం, టంగ్‌స్టన్, లిథియం, టిన్, గ్రాఫైట్, వనాడియం, కోబాల్ట్, టైటానియం, గాలియం, జిర్కోనియం, రాక్ ఫాస్ఫేట్, పొటాష్, ఇతర అరుదైన లోహాలు ఉన్నాయి. టెండర్ పత్రాల అమ్మకం 2025 సెప్టెంబర్ 23న ప్రారంభమై.. 2025 నవంబర్ 24న సాయంత్రం సాయంత్రం 5:00 గంటల వరకు కొనసాగుతుంది. బిడ్‌ల సమర్పణకు చివరి తేదీ 2025 డిసెంబర్ 1 (సాయంత్రం 5:00 గంటలు). గనుల మంత్రిత్వ శాఖ 55 బ్లాకులను సంబంధించిన అయిదు విడతల వేలాన్ని పూర్తి చేసింది. ఇందులో 34 బ్లాకుల వేలం విజయవంతమైంది. ఈ వేలంపాటల నుంచి వచ్చే ఆదాయం సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలకు వెళ్తుంది.

1వ విడత అన్వేషణ లైసెన్స్ (ఈఎల్– ఎక్స్‌ప్లోరేషన్ లైసెన్స్) బ్లాక్‌లకు సంబంధించిన ప్రాధాన్య బిడ్డర్లను మంత్రి జీ. కిషన్ రెడ్డి ప్రకటించారు. సంస్థలు పరస్పరం చర్చించుకోవటానికి ఇది వెసులుబాటు కల్పిస్తుంది. లిథియం, రాగి, బంగారం, భూమిలోని అరుదైన మూలకాల వంటి విలువైన ఖనిజాల కోసం నిర్వహించిన ఈఎల్ బ్లాక్‌ల మొదటి వేలం విజయవంతంగా పూర్తయింది. వేలం కోసం పెట్టిన 13 బ్లాక్‌లలో 7 బ్లాకులు రెండో రౌండ్‌కు చేరుకున్నాయి. ఇవి ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో ఉన్నాయి. ఇది వేలానికి సంబంధించి ఆదాయాన్ని పెంచటంతో పాటు.. ఖనిజాన్వేషణలో ప్రైవేట్ రంగ భాగస్వామ్యం, హరిత సాంకేతికతలకు మద్దతునివ్వటం, ఇంధన పరివర్తన, అత్యాధునిక పరిశ్రమలను ప్రోత్సహిస్తుంది.

పారదర్శకమైన, పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడం.. పరిశోధన ఆధారిత ఆవిష్కరణలను ప్రోత్సహించడం, భారత వ్యూహాత్మక లక్ష్యాలకు అనుగుణంగా స్వావలంబనతో కూడిన ఖనిజ రంగ వ్యవస్థను తయారు చేయటంపై నిబద్ధతతో ఉన్నట్లు మంత్రిత్వ శాఖ పునరుద్ఘాటించింది. కీలక ఖనిజాల రంగాన్ని ముందుకు తీసుకెళ్లడంలో భాగస్వాములందరికీ మంత్రిత్వ శాఖ కృతజ్ఞతలు తెలియజేసింది. భవిష్యత్తులో కూడా నిరంతరం కలిసి పనిచేయనున్నట్లు తెలిపింది.

# జ్ఞాన జ్యోతిని వెలిగించే వారే గురువులు : ఎమ్మెల్యే బాలు నాయక్

నల్గొండ, సెప్టెంబర్ 18:అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞాన జ్యోతిని వెలిగించే వారే గురువులు అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండ పట్టణంలోని వాసవీ కల్యాణ మండపంలో గురువారం నిర్వహించిన మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రదాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయులు మరింత అంకితభావంతో పనిచేసి విద్యార్థులను గొప్ప పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులకు జ్ఞాపికలు, శాలువాలు అందజేసి సన్మానించారు.



స్కూల్స్ గేమ్స్ ప్రారంభం

దేవరకొండ పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో 69వ (రాఉఈ) స్కూల్ గేమ్ ఫెడరేషన్ దేవరకొండ నియోజకవర్గ స్థాయి అండర్ 14 ఉ17 బాల, బాలికల క్రీడా పోటీలను అధికారులతో కలిసి ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవరకొండ నియోజక వర్గంలోని ప్రతి మండలంలో ఒక మినీ స్టేడియం నిర్మాణంపై యోచిస్తున్నట్లు తెలిపారు. దేవరకొండ పట్టణంలోని జూనియర్ కళాశాలలో మినీ స్టేడియం నిర్మాణం కోసం రూ.2 కోట్లు మంజూరు అయినట్లు, త్వరలో నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో తాసీల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీఓలు డానియల్, వెంకటయ్య, చంద్రమౌళి, ఎంఈఓలు మాతృ నాయక్, నాగేశ్వర్ రావు, గోప్య నాయక్, నర్సింహా, శ్రీనివాస్, అంజయ్య, వెంకటయ్య, బ్రహ్మాచారి, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు యూనూస్, మాజీ ఎంపీపీ బిక్కు నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్ర రాంసింగ్ నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి : జిల్లా సంక్షేమాధికారి రవూఫ్ ఖాన్

ఆదిలాబాద్, సెప్టెంబర్ 18:అంగన్‌వాడీ టీచర్లు తమ విధినిర్వహణను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని జిల్లా సంక్షేమాధికారి రవూఫ్‌ఖాన్ అన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కిష్టంపేట రైతు వేదికలో ఏర్పాటు చేసిన పోషన్ బీ పఢాయి బీ పై నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు గురువారంతో ముగిసాయి. ఈ కార్యక్రమానికి సీడీపీవో స్వరూపారాణితో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు. చిన్నారులకు సరైన పోషణతో పాటు సరైన విద్యాబోధన చేస్తే శారీరకంగా, మానసికంగా ఎదుగుతారన్నారు.

తక్కువ ఖర్చుతో ఆటవస్తులను తయారు చేసి వాటి ద్వారా విద్యాబోధన చేస్తే పిల్లలు త్వరగా నేర్చుకోగలుగుతారన్నారు. అంగన్‌వాడీ టీచర్లు ఎప్పటికప్పుడు పిల్లల మానసిక శారీరక ఎదుగుదలపై దృష్టి సారించాలని సూచించారు. మహిళా సాధికారత హబ్ జెండర్ స్పెషలిస్ట్ విజయ, ఫైనాన్ లిటరసీ లిప్సిక అంగన్‌వాడీలకు పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. భేటీ బచావో– భేటీ పఢావో పథకం, బాల్యవివాహాల నిరోధక చట్టం, ఆన్‌లైన్ సేఫ్టీ, సైబర్ క్రైమ్, మహిళ హెల్ప్ లైన్ 1980, సఖి సర్వీసెస్, హెల్ప్ లైన్ నెంబర్ 181, చైల్డ్ హెల్ప్ లైన్, నేషనల్ ఎమర్జెన్సీ నెంబర్ 112, సుకన్య సమృదియోజనపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రమాదేవి, స్వరూప, పాల్గొన్నారు.

# నిడమనూరులో యూరియా కోసం రైతుల రాస్తారోకో



నల్గొండ, సెప్టెంబర్ 18:యూరియాను పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు నిడమనూరు మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై గురువారం రాస్తారోకో నిర్వహించారు. తెల్లవారుజామున 3 గంటల నుంచి నిడమనూరు ప్రాథమిక సహకార సంఘం వద్ద రైతులు బారులు తీరారు. ఉదయం 7 గంటలకు యూరియా రాలేదన్న సమాచారంతో ఆగ్రహించిన రైతన్నలు ప్రధాన రహదారిపైకి చేరుకుని ఆందోళనకు దిగారు. సుమారు రెండున్నర గంటల పాటు ఆందోళన కొనసాగడంతో ప్రధాన రహదారికి ఇరువైపులా 3 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఆందోళన విరమింప చేసేందుకు పోలీసుల యత్నం విఫలమైంది.

వ్యవసాయ శాఖ అధికారులు ఎవరూ అందుబాటులో లేకపోవడంతో పోలీసులు హాలియా ఏడీఏ సరిత కు సమాచారం అందించడంతో హుటాహుటిన ఆమె ఆందోళన ప్రదేశానికి చేరుకున్నారు. రైతులతో మాట్లాడి యూరియా రాగానే పంపిణీ చేస్తామని నచ్చజెప్పారు. తమకు టోకెన్లు జారీ చేయాలని రైతులు డిమాండ్ చేయడంతో 150 మంది రైతుల పేర్లు నమోదు చేసుకున్నారు. దీంతో శాంతించిన రైతులు ఆందోళనను విరమించారు. అనంతరం ట్రాఫిక్ ను పోలీసులు క్రమబద్ధీకరించారు.

నిడమనూరు మండల వ్యవసాయ అధికారి ముని కృష్ణయ్యపై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సస్పెన్షన్ వేటు వేశారు. గురువారం ఉదయం రెండున్నర గంటల పాటు రైతులు రాస్తారోకో చేపట్టిన నేపథ్యంలో ఏఓ మునికృష్ణయ్య అందుబాటులో లేకపోవడాన్ని కలెక్టర్ తీవ్రంగా పరిగణించారు. వ్యవసాయ శాఖ కార్యాలయ నిర్వహణ, యూరియా పంపిణీలో ఉన్నతాధికారుల సూచనల అమలులో నిర్లక్ష్యం ప్రదర్శించిన నేపథ్యంలో సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోపాటు యూరియా పంపిణీలో వైఫల్యం చెందడం పట్ల సస్పెన్షన్ వేటు వేసినట్లు సమాచారం.

# అనుమానితుల సమాచారం పోలీసులకు తెలపాలి : డీఎస్పీ చంద్రభాను



ఖమ్మం, సెప్టెంబర్ 18:ఇల్లెందు పోలీస్ డివిజన్ పరిధిలో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇల్లెందు డీఎస్పీ చంద్రభాను అన్నారు. గురువారం ఇల్లెందు మున్సిపాలిటీ పరిధి 22వ వార్డు వినోబా భావే కాలనీలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇల్లెందు సీఐ తాటిపాముల సురేశ్ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ మాట్లాడుతూ.. కార్డెన్ సెర్చ్ లో దాదాపు 70 పైగా ద్విచక్ర వాహనాలు, 5 ఆటోలు, రెండు కార్లను తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. ఎటువంటి నమోదు కాగితాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు వెల్లడించారు. అదేవిధంగా నక్సల్స్ ప్రభావిత ప్రాంతమైన ఇల్లెందులో అనుమానిత వ్యక్తులు కనబడితే సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరాలు, మత్తు పదార్థాలు, ట్రాఫిక్ అవేర్‌నెస్, హెల్మెట్ పెట్టుకోకపోవడం వల్ల జరిగే ప్రమాదాలు, వాహనాలు ఇన్సూరెన్స్ చేయించుకోకపోవడం వల్ల కలిగే నష్టాల గురించి స్థానిక యువతకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐలు హసీనా, సూర్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు సరిపడా యూరియా : ఆర్డీఓ శ్రీదేవి

నల్గొండ, సెప్టెంబర్ 18:మునుగోడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాన్ని చండూరు ఆర్డీఓ శ్రీదేవి గురువారం సందర్శించారు. యూరియా నిల్వ, పంపిణీ వివరాలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా యూరియా అందించాలని సంఘం సిబ్బందికి సూచించారు.

రైతులను యూరియా సరఫరా గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి రైతుకు సరిపడా యూరియాను ప్రభుత్వం అందిస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మునుగోడు ఇన్‌చార్జి తాసీల్దార్ నరేశ్, ఏఓ పద్మజ, సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ నెల 30 వరకు ఏపీ అసెంబ్లీ సమావేశాలు.. బీఏసీలో నిర్ణయం

అమరావతి, సెప్టెంబర్ 18:ఆంధ్రప్రదేశ్ శాసనసభ , మండలి సమావేశాలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. శాసనసభ సమావేశాలు ఉదయం 9 గంటలకు ప్రారంభం కాగా మండలి సమావేశాలు ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యాయి. అంతకు ముందు ఉదయం జరిగిన బీఏసీ సమావేశం స్పీకర్ అయ్యన్నపాత్రుడి అధ్యక్షతన జరిగింది. వర్షకాల అసెంబ్లీ సమావేశాలు ఈనెల 30 వరకు నిర్వహించనున్నట్లు స్పీకర్ ప్రకటించారు. ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సభ జరపాలని నిర్ణయించారు. కాగా ఈనెల 20, 21, 28 తేదీల్లో సెలవు ఉండనుందని వెల్లడించారు. సభలో చర్చించేందుకు 18 అంశాలను టీడీపీ, 9 అంశాలను బీజేపీ ప్రతిపాదించింది.

ఈనెల 19న జలవనరుల అంశం, 22న శాంతి భద్రతలు, 23న వైద్యారోగ్యం, 24న పరిశ్రమలు, 25న సూపర్–6, 26న క్వాంటం వ్యాలీ, 27న లాజిస్టిక్స్, 29న స్వర్ణాంధ్ర దిశగా ఏపీ, 30న రాయలసీమ–కోస్తా–ఉత్తరాంధ్ర అభివృద్ధి అంశంపై చర్చ చేపడుతామని స్పీకర్ వివరించారు.

# ఉత్తమ పురస్కారాలు అందజేయడం ప్రశంసనీయం : ఎమ్మెల్యే బాలునాయక్



నల్గొండ, సెప్టెంబర్ 18: ఉపాధ్యాయులు, అధికారుల పనితీరును గుర్తించి ఉత్తమ పురస్కారాలను అందజేయడం ప్రశంసనీయమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ పీఏ పల్లి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారాన్ని పురస్కరించుకుని అంగడిపేట ఎక్స్ రోడ్ లోని వైష్ణవి ఫంక్షన్ హాల్ లో గురువారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దఅడిశర్లపల్లి, గుడిపల్లి మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులకు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ (సీఆర్‌పీ) లకు ఉత్తమ ఉపాధ్యాయ, సీఆర్పీ పురస్కారాలను అందజేసి శాలువాతో సత్కరించారు. అదేవిధంగా పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీర్లు, పారిశుధ్య సిబ్బందికి పురస్కారాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిస్వార్థ సేవకు లయన్స్ క్లబ్ ప్రతీక అన్నారు. గ్రామీణ, మండల కేంద్రాల్లో సైతం లయన్స్ క్లబ్ ఏర్పాటు చేసి ప్రజలకు సేవ చేయడం శుభ పరిణామం అన్నారు. అంతకుముందు జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ పీఏ పల్లి అధ్యక్ష, కార్యదర్శులతో పాటు కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ రేపాల మదన్ మోహన్, సతీష్ కుమార్, లయన్స్ క్లబ్ ఆఫ్ పీఏ పల్లి అధ్యక్షుడు ముచ్చర్ల ఏడుకొండలు, గుడిపల్లి ఎంఈఓ సముద్రాల శ్రీనయ్య, లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

